WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036, 9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 250 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 6 సెప్టెంబర్ 2025 | వెల : 2-00



## రాష్ట్రం మీ జాగీరా?

### సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

- కమీషన్ల కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మీ వాళ్లకు పందేరం చేస్తారా?
- ప్రజల ఆస్తులను దోచుకున్న వ్యక్తిగా ఇదివరకే మీకు పేరుంది
- 2019కి ముందే మూడు దఫాలు సీఎంగా ఉన్న మీరు ప్రభుత్వ రంగంలో ఒక్క మెడికల్ కాలేజీ అయినా పెట్టారా?

అమరావతి, స్వర్ణసాగరం

ఆరోగ్యశ్రీ బాధ్యత నుంచి మీరు తప్పుకుని ప్రైవేటుకు ఇవ్వడం ఘన కార్యంగా ప్రచారం చేయించుకోవడం సిగ్గుగా లేదా? మా ప్రభుత్వ హయాంలోనే ఏటా రూ.5 లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఈ పథకాన్ని వర్తింపచేశాం. తద్వారా రాష్ట్రంలో 95% కుటుంబాలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చాం. ఇక మీరు కొత్తగా చేసేది ఏముంది? అసలు మీ ఇన్సూరెన్స్ పథకం పరిధి రూ.2.5 లక్షలకేనా? లేక రూ.25 లక్షలకా? ఆరోగ్యశ్రీ కింద ఏడాదికి రూ.3,600 కోట్లు ఖర్చు చేయలేని మీరు రూ.5 వేల కోట్లు ప్రీమియంగా ఖర్చు చేస్తారా? ఇది నమ్మదగ్గ విషయమేనా? 'మా ప్రభుత్వ హయాంలో మేం పెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కమీషన్ల కక్కుర్తితో మీ వాళ్లకు పందేరం చేస్తారా? ఈ రాష్ట్రం మీ జాగీరు అనుకుంటున్నారా?' అని సీఎం నారా చంద్రుబాబునాయుడుపై వైఎస్సార్‌సీపీ - మిగతా 3లో



## చైనాతో సరిహద్దు వివాదమే అతిపెద్ద సవాల్

- పాకిస్తాన్ తెరచాటు యుద్ధం కూడా సమస్యాత్మకమే
- పొరుగు దేశాల్లోఅస్థిరత మనకు ఆందోళనకరం
- సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యలు

2



## సైనిక శక్తి బలోపేతానికి మెగా డిఫెన్స్ ప్లాన్

- అణుశక్తి యుద్ధనౌకలు, లేజర్ ఆయుధాలు
- సాయుధ దళాలకు హైపర్ సానిక్ క్షిపణులు
- 15 ఏళ్లకు రోడ్ మ్యాప్ సిద్ధం

2





## స్మార్ట్ టీచర్ల అవసరమే ఎక్కువ

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలతో రాష్ట్రపతి ముర్ము

## పిల్లల బాధ్యత మీది..
# మీ బాధ్యత నాది

- నాడు అధ్యాపక ఉద్యోగం వద్దన్నా..
- ఎమ్మెల్యే అవుతానని చెప్పా
- నేర్చుకున్నవి ప్రజలకు ఎలా ఉపయోగపడతాయని ఆలోచిస్తానన్న సీఎం
- ప్రతి టీచర్‌కూ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఉండాలి
- పూర్వ విద్యార్థులు, స్థానికులను భాగస్వాముల్ని చేయాలి
- అప్పుడు పాఠశాలకు అవసరమైన నిధులొస్తాయి. విజ్ఞానం వస్తుంది
- పూర్వ విద్యార్థుల అనుభవాలను పిల్లలకు చెప్పించాలి
- మొదటి సంతకం మెగా డీఎస్సీ దస్త్రంపైనే పెడతానని మాటిచ్చి నిలబెట్టుకున్నాను
- నేను ముఖ్యమంత్రిగా 14 డీఎస్సీలు నిర్వహించాను
- గతంలో టీచర్ల బదిలీల కోసం రాజకీయ నేతల చుట్టూ తిరగాల్సి వచ్చేది




అమరావతి, స్వర్ణసాగరం

దేశంలోనే ఉత్తమ విద్యార్థులుగా మన పిల్లలను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులకు ఇబ్బంది రాకుండా చూసే బాధ్యత తనదని.. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత టీచర్లు తీసుకోవాలని కోరారు. పిల్లలకు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా వారిలో స్ఫూర్తి నింపి, నైపుణ్యాలను వెలికితీయాలని, నైతిక విలువలు నేర్పాలని సూచించారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. 175 మంది ఉపాధ్యాయ, అధ్యాపక, ఆచార్యులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'నీలో ప్రతిభ ఉంది.. ఆర్థికశాస్త్రం అధ్యాపకుడిగా పనిచేస్తావా? సిఫార్సు చేస్తానని మా టీచర్ అన్నారు. నేను చేరను.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తానన్నా. గెలుస్తావా అని ఆయన అడిగారు. కచ్చితంగా గెలుస్తాను, గెలిచి వచ్చిన తర్వాత కలుస్తాను అని చెప్పాను. ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రినయ్యాను' అని పేర్కొన్నారు. 'గురుపూజోత్సవాన్ని పవిత్రమైన కార్యక్రమంగా భావిస్తాను. - మిగతా 3లో

## వివాదాల పరిష్కారానికి.. మధ్యవర్తిత్వం మేలైన మార్గం

- భారత్‌కు కొత్తేమీ కాదు, సమర్థుడైన మధ్యవర్తి శ్రీకృష్ణుడు
- ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం
- ఏసీఐఏఎం సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

2




## నా లైఫ్ టీచర్
# చంద్రబాబు

- అందరం కలిసికట్టుగా ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను సాకారం చేద్దాం
- విద్య గురించి మాట్లాడితే ఏపీ గురించే మాట్లాడాలి
- సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పినట్లు గురువులంతా ఆచరిస్తే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్(లీప్) విజయవంతమవుతుంది
- మంత్రి నారా లోకేశ్



అమరావతి, స్వర్ణసాగరం

ప్రభుత్వ విద్య గురించి మాట్లాడితే ఏపీ గురించే మాట్లాడాలని, అందరం కలిసికట్టుగా ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను సాకారం చేద్దామని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. "నా లైఫ్ టీచర్ సీఎం చంద్రబాబు. నన్ను తీర్చిద్దింది టీచర్ మంజుల, ప్రిన్సిపల్ రమాదేవి, ఆ తర్వాత పి.నారాయణ, ప్రొఫెసర్ రాజిరెడ్డి. ఈ రోజు విద్యాశాఖ మంత్రిగా మీ ముందు ఉన్నానంటే కారణం ఈ ఐదుగురే. సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పినట్లు గురువులంతా ఆచరిస్తే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ (లీప్) విజయవంతమవుతుంది. చంద్రబాబు 13 - మిగతా 2లో




## డేంజరస్ చైనాతో..
# దోస్తీయా?

### భారత్, రష్యాపై ట్రంప్ రుసరుసలు

- డ్రాగన్ దుష్ట కౌగిలికి దాసోహం అయ్యాయంటూ భగ్గు... కొత్త పొత్తులు ఎంతకాలమో చూద్దామంటూ సవాళ్లు
- ఎస్‌సీఓ ఫొటో షేర్‌చేస్తూ నిష్టూరాలు.. ట్రంప్‌నకు దీటుగా బదులిస్తున్న రష్యా, చైనా
- విక్టరీ పరేడ్ వేదికగా చైనా బలప్రదర్శన.. ఉక్రెయిన్‌లోకి వచ్చే ఏ దేశమైనా మా శత్రువే: పుతిన్

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/15906




# డేంజరస్ చైనాతో.. దోస్తీయా?

న్యూఢిల్లీ

చైనాకు రష్యా, భారత్ సన్నిహితం కావటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భగ్గుమంటున్నారు. దుష్ట చైనాతో చేతులు కలుపుతారా? అంటూ రుసరుసలాడుతున్నారు. చైనా అంధకారంలోకి మీరూ పడిపోతున్నారంటూ శాపనార్థాలు పెడుతున్నారు. షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సమావేశంలో మోదీ, పుతిన్, జిన్‌పింగ్ కలిసి ఉన్న ఫొటోను సోషల్‌మీడియాలో షేర్‌చేస్తూ అక్కసు వెళ్లగక్కారు. మరోవైపు అమెరికాకు దీటుగా చైనా తన సైనిక, ఆయుధ శక్తిని ప్రదర్శిస్తుంటే.. ఉక్రెయిన్‌లోకి ఏ ఇతర దేశం బలగాలు వచ్చినా దాడి చేస్తామని రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులు.. ధీటుగా చైనా, రష్యా సవాళ్లతో ప్రపంచం ఉద్రిక్తంగా మారుతోంది. మధ్యేమార్గం అనేది మాయమై.. ప్రపంచం రెండు ముక్కలుగా చీలుతోంది. అమెరికా బెదిరింపులకు గురైనవారిని తాను కాపాడుతాను అన్నట్లుగా చైనా తన సైనిక బలాన్ని ప్రదర్శించటంతో రెండు ప్రపంచ మహాశక్తులు యుద్ధానికి ఎదురెదురుగా నిలబడినట్లయ్యింది. ఈ అసాధారణ పరిణామానికి ఈసారి భారత్ కేంద్ర బింధువుగా, బాధితురాలిగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల చైనాలో నిర్వహించిన షాంఘై సహకార సమాఖ్య (ఎస్సీఓ) సమావేశంలో కనిపించిన ఒకే ఒక్క దృశ్యం ఇప్పుడు ప్రపంచ దృక్పథాన్ని మార్చివేస్తోంది.






**ట్రంప్ నిష్టూరాలు**

ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాను లొంగదీసుకునేందుకు భారత్‌ను వాడుకోవాలని భంగపడి.. సుంకాల పేరుతో బెదిరింపులకు దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఎస్సీఓ సమావేశంపై భయపడుతూనే నిష్టూరాలు ఆడారు. ఆ సమావేశంలో భారత ప్రధాని నరేంద్రమోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ నవ్వుతూ మాట్లాడుకుంటున్న ఫొటోను తన సొంత సోషల్‌మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్ సోషల్‌లో షేర్ చేస్తూ భారత్, రష్యాను తాము కోల్పోయామని రాసుకొచ్చారు. 'చూడబోతే మేము అంధకార అగాధమైన చైనాకు భారత్, రష్యాలను కోల్పోయినట్లు కనిపిస్తోంది. వారి భవిష్యత్తు అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నా'అని వ్యంగ్యంగా రాసుకొచ్చారు. దుష్ట చైనాతో చేతులు కలిపితే అంధకారంలోకి వెళ్లినట్లేనని భావాత్మకంగా చెప్పారు. అదే సమయంలో తన దారికి తెచ్చుకోవాలనుకున్న రష్యా, భారత్‌లు తన ప్రత్యర్థి అయిన చైనా వైపు వెళ్లిపోయాయన్న భయం కూడా ఆయన మాటల్లో కనిపించిందని నిపుణులు పేర్కొంటున్నారు.

**యుద్ధమా? శాంతా?**

ప్రపంచంపై అమెరికా ఆధిపత్యానికి ముగింపు పలికే సుముహూర్తం ఇదేనని చైనా భావిస్తోంది. ఈ నెల 3న ఆ దేశం విక్టరీ పరేడ్‌లో చేసిన బలప్రదర్శన ప్రపంచానికి ఈ అంశంలో స్పష్టమైన సందేశం ఇచ్చింది. అమెరికా పేరు ప్రస్తావించకుండానే 'శాంతియా? యుద్ధమా?'తేల్చుకోవాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ స్పష్టమైన హెచ్చరిక జారీచేశారు. ఆ సమావేశానికి అమెరికా ఆగర్భ శత్రువులైన ఉత్తరకొరియా, ఇరాన్ దేశాల అధినేతలు కూడా హాజరయ్యారు. అమెరికా బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, కాపాడేందుకు తాను ఉన్నానన్న భావన జిన్‌పింగ్ ప్రకటనలో కనిపించిందని నిపుణులు పేర్కొంటున్నారు. జిన్‌పింగ్ ప్రకటనకు కొనసాగింపు అన్నట్లుగా రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా అలాంటి ప్రకటనే చేశారు. ఉక్రెయిన్‌తో ఏ దేశం తన బలగాలను మోహరించినా వాటిపై దాడులు చేస్తామని శుక్రవారం హెచ్చరిక జారీచేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ గురువారం యూరోపియన్ దేశాధినేతలతో సమావేశమై సైనిక మద్దతు కోరిన నేపథ్యంలో పుతిన్ ప్రకటన సంచలనంగా మారింది. ఎందుకంటే అమెరికాతోపాటు దాదాపు యూరప్ దేశాలున్నీ నాటోలో భాగస్వాములుగా ఉన్నాయి. ఒకవేళ నాటో బలగాలు ఉక్రెయిన్‌లోని అడుగుపెడితే.. వాటితో ముఖాముఖి యుద్ధానికి సిద్ధమని పుతిన్ తేల్చి చెప్పారు. దీంతో ప్రాంతీయ ఘర్షణలన్నీ కలిసి నిర్ణయాత్మక ప్రపంచ యుద్ధానికి దారితీస్తాయా? అన్న ఆందోళన ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది.

**భారతే కీలకం**

దశాబ్దాలుగా మధ్యేవాద విధానంతో ప్రపంచ ప్రధాన శక్తులన్నింటితో సుహృద్భావ సంబంధాలు కొనసాగిస్తున్న భారత్.. ప్రస్తుతం ఎటో ఒకవైపు మొగ్గాల్సిన సంకట స్థితిలో పడింది. తన ప్రమేయం లేకుండానే అమెరికా%-% చైనా శక్తుల మధ్య కేంద్ర బింధువుగా, బాధితురాలిగా మారుతున్నట్లు కనిపిస్తోంది. భారత్ జోక్యం చేసుకుంటేనే రష్యా%-% ఉక్రెయిన్ యుద్ధం ముగుస్తుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే వాదిస్తున్నారు. అందుకు భారత్ స్పందించకపోవటంతో భారత వస్తువులపై 50 శాతం ప్రతీకార సుంకాలు విధించారు. దీంతో అనివార్యంగానే మనదేశం.. చైనా, రష్యాకు మరింత దగ్గర కావాల్సి ముస్తోయిదనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు అమెరికాను దెబ్బకొట్టాలంటే చైనా, రష్యాలకు కూడా భారతే కీలకంగా మారింది. ఎస్సీఓ సమావేశానికి 10 సభ్య దేశాధినేతలు, మరికొన్ని ఆహ్వానిత దేశాల నేతలు విచ్చేసినా.. అందరి దృష్టి భారత ప్రధాని నరేంద్రమోదీపైనే కేంద్రీకృతమైంది. ఈ సమావేశం తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై సొంత దేశంలో విమర్శలు మరింత ఎక్కువయ్యాయి. భారత్‌ను అనవసరంగా దూరం చేసుకున్నామన్న బాధ ఆ విమర్శల్లో కనిపిస్తోంది. అయితే, చైనాతో భారత సంబంధాలు తక్షణం గొప్పస్థాయికి వెళ్తాయన్న నమ్మకం లేదనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. సరిహద్దు సమస్యే భారత్%-%చైనా ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి ప్రధాన అడ్డంకి అన్న చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ జనరల్ అనిల్ చౌహాన్ మాటలను గుర్తుచేస్తున్నారు.

# సైనిక శక్తి బలోపేతానికి మెగా డిఫెన్స్ ప్లాన్

న్యూఢిల్లీ

పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బదులిచ్చిన భారత్.. ఇప్పుడు తన సైనిక శక్తిని మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా అణుశక్తితో నడిచే యుద్ధ నౌకలు, నెక్ట్స్ జనరేషన్ యుద్ధ ట్యాంకులు, హైపర్ సానిక్ క్షిపణులు, లేజర్, ఏఐ ఆధారిత ఆయుధాలు,
స్టెల్త్ బాంబర్ డ్రోన్‌లు వంటి అత్యాధునిక ఆయుధాలను సైనిక దళాలకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రచించింది. వచ్చే 15 ఏళ్లలో ఈ లక్ష్యాన్ని పూర్తిచేసేలా రక్షణ మంత్రిత్వ శాఖ ఒక రోడ్‌మ్యాపను సిద్ధం చేసింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత్ చేపట్టిన అతిపెద్ద డిఫెన్స్ అప్‌గ్రేడ్ ప్లాన్ ఇదే కావడం విశేషం. ఈ రోడ్‌మ్యాప్ ప్రకారం పాత టీ–72 యుద్ధ ట్యాంకులను 1,800 ఫ్యూచర్ ట్యాంకులతో భర్తీ చేయనున్నారు. వీటితోపాటు మరో 400 తేలికపాటి యుద్ధ ట్యాంకులను కూడా సైన్యానికి అందిస్తారు. యుద్ధట్యాంకులపై నుంచి ప్రయోగించే 50,000 యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్స్, 700 రోబోటిక్ కౌంటర్ ఐఈడీ వ్యవస్థలను అందించనుంది. వీటితోపాటు 6 లక్షల శతఘ్ని గుండ్లు, మానవ రహిత విమానాలను కూడా సైన్యానికి అందించనున్నారు.



**నేవీ కోసం తర్వాతి తరం యుద్ధ నౌకలు**

నౌకాదళం కోసం సరికొత్త విమానవాహక యుద్ధనౌక, పది తర్వాతి తరం యుద్ధ నౌకలు, ఏడు అధునాతన కార్వెట్‌లు, నాలుగు ల్యాండింగ్ డాక్ ప్లాట్‌ఫారమ్‌లు సమకూర్చనున్నారు. వీటితోపాటు అణుశక్తితో నడిచే యుద్ధ నౌకలు, ఎలక్ట్రో మాగ్నెట్ ఎయిర్‌క్రాఫ్ట్ లాంచ్ సిస్టమ్ కూడా అందించనున్నారు. ఇక భారత వైమానిక దళం కోసం 75 హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్స్, 150 స్టెల్త్ బాంబర్ డ్రోన్లు, రిమోట్ సాయంతో పనిచేసే 100 విమానాలు, గైడెడ్ ఆయుధాలను అందిస్తారు. ఇవి కాకుండా యాంటీ స్వార్మ్ డ్రోన్ వ్యవస్థలు, లేజర్ ఆయుధాలు, ఏఐతో పనిచేసే ఆయుధాలు, మానవరహి విమానాల కోసం గగనతలం నుంచి భూమిపై ఉన్న లక్ష్యాలపైకి ప్రయోగించే క్షిపణి, అత్యాధునిక టార్గెటింగ్ ప్యాడ్స్ కూడా సమకూర్చనున్నారు.

## కొత్త దశలోకి భారత్-చైనా సంబంధాలు

న్యూఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌పై ఒత్తిడి పెంచిన నేపథ్యంలో, భారత్?చైనా సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెడుతున్నాయి. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలతో నిండిన ఈ సంబం ధాలు, ఇప్పుడు ఆర్థిక, రాజకీయ అవసరాల ఆధారంగా సానుకూల మార్పుల వైపు సాగుతున్నాయి.
మరోవైపు భారత్‌కు అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ మొదటి సమాధానం ట్రంప్ టారిఫ్ వారే చైనా?భారత్‌ను దగ్గర చేశాయి. ట్రంప్ పరిపాలన భారత్‌పై 50 శాతం వరకు టారిఫ్‌లను విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను సాకుగా చూపడం ద్వారా భారత్?అమెరికా సంబంధాలకు గట్టి దెబ్బ తీసింది. ఈ టారిఫ్‌లు భారత ఎగుమతులు, ముఖ్యంగా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా, భారత్ తన ఆర్థిక స్థిరత్వం కోసం చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. 2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్సీఓ) సమావేశాల్లో ఇరు దేశాల నాయకుల సమావేశం ఈ మార్పుకు నాంది పలికింది. అమెరికా ఒత్తిడి ఎదుర్కొనేందుకు భారత్, చైనా కలిసి నిలబడాలనే సందేశాన్ని ఈ సమావేశాలు ఇచ్చాయి. చైనా కూడా ఈ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ, భారత్‌తో సహకారాన్ని పెంచుకునే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో చైనా రాయబారి జు ఫీహాంగ్, ఇరు దేశాల స్నేహం ఆసియా, ప్రపంచ ఆర్థిక వృద్ధికి మేలు చేస్తుందని పేర్కొన్నారు.2020 గల్వాన్ లోయ ఘర్షణలో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికుల మరణం ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసింది. లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి ఇరు దేశాలు భారీగా సైన్యాన్ని మోహరించాయి, ఇది మూడు నాలుగేళ్లపాటు ఉద్రిక్తతలను కొనసాగించింది. అయితే, 2014 తర్వాత చైనా భారత భూభాగంలో ఒక్క అంగుళం కూడా స్వాధీనం చేసుకోలేదని, గల్వాన్, డోక్లాం వంటి ప్రాంతాల్లో భారత సైన్యం దృఢంగా నిలబడిందని గమనించాలి. ఇక 1962 భారత్?చైనా యుద్ధంలో చైనా అక్సాయ్ చిన్‌లో 30 వేల చ.కి.మీ భూమిని ఆక్రమించుకుంది. ఆ తర్వాత కూడా అనేక సందర్భాల్లో చైనా సరిహద్దు అతిక్రమణలకు పాల్ప డింది. అయితే, ఇటీవలి కాలంలో చైనా యుద్ధం కాకుండా శాంతి, సహకారాన్ని కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. 2024లో ఎస్సీవో సమావేశం తర్వాత చైనా సైనికులను ఉపసంహరించుకోవడం, కమాండెంట్ స్థాయి చర్చలు, విదేశాంగ మంత్రుల పరస్పర పర్యటనలు ఈ దిశలో సానుకూల సంకేతాలు.భారత ఆర్థిక స్థిరత్వం ఈ కొత్త విధానానికి పునాదిగా నిలుస్తోంది. 655 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు, 1% కన్నా తక్కువ జీడీపీ లోటు, నెలవారీ 68.7 బిలియన్ డాలర్ల ఎగుమతులు, 2.4% రిటైల్ ఇన్‌ఫ్లేషన్, 8.9% సివిల్ ఉత్పాదక రంగ వృద్ధి, 7.8% స్టీల్ వినియోగం వంటి గణాంకాలు భారత్ యొక్క ఆర్థిక బలాన్ని సూచిస్తున్నాయి. ప్రపంచంలో ఐదో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా, 81 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులతో భారత్ ఆర్థిక శక్తిగా ఉద్భవిస్తోంది.

## వయో వృద్ధ భారతం

న్యూఢిల్లీ

మన దేశ జనాభాలో వృద్ధుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ప్రతి పది మందిలో ఒకరు 60 ఏళ్ల పైబడిన వారు ఉన్నారు. నమూనా నమోదు సిస్టం (ఎస్ఆర్ఎస్)– 2023 నివేదిక ఇటీవల ఆ గణాంకాలను వెల్లడించింది. పడిపోతున్న జననాల రేటు, పెరుగుతున్న ఆయుర్దాయంతో వయో వృద్ధ భారతంగా దేశం మారుతోందని నిపుణులు చెబుతున్నారు. వయోధికుల ఆరోగ్య సంరక్షణ, పింఛన్లు, సామాజిక భద్రత విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివేదిక ప్రకారం దేశ జనాభాలో ప్రస్తుతం 60 ఏళ్లు పైబడ్డ వృద్ధులు 9.7 శాతంగా ఉన్నారు. 2011లో అది 8.6గా మాత్రమే ఉంది. 65 ఏళ్లు పైబడ్డ వారిలో పెరుగుదల 6.4 శాతంగా నమోదైంది. 60 ఏళ్లు పైబడిన వయోధికుల జనాభాలో కేరళ 15 శాతంతో అన్ని రాష్ట్రాల కంటే ముందు ఉంది. ఆ తర్వాత స్థానాల్లో తమిళనాడు, హిమాచల్, పంజాబ్, మహారాష్ట్ర వృద్ధుల జనాభా జాతీయ సగటు 9.7% కంటే ఎక్కువ ఉంది. ఇక బిహార్, మధ్యప్రదేశ్, యూపీ, జార?ండ్ రాష్ట్రాల్లో వయోధికుల జనాభా 8% లోపే ఉంది. అంటే ఈ రాష్ట్రాల్లో జనాభా వృద్ధి బాగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. దక్షిణ, పశ్చిమ భారత రాష్ట్రాల్లో జనాభా తగ్గుముఖం పట్టింది.

**పెరుగుదలకు కారణాలు, సవాళ్లు**

వృద్ధుల జనాభా పెరుగుదలకు రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి, మొత్తం పునరుత్పత్తి రేటు (టీఎఫఆర్) జనాభా భర్తీ స్థాయి 2.1 కంటే తగ్గిపోవడం, రెండు.. ఆయర్దాయం పురుషులకు 68.5 ఏళ్లకు, మహిళలకు 72.5 ఏళ్లకు పెరగడం. టీఎఫఆర్ తగ్గడం వల్ల జనాభాలో పిల్లల సంఖ్య తగ్గిపోతోంది. ఆయుర్దాయం పెరగడం వల్ల వృద్ధుల జనాభా పెరుగుతూపోతోంది. దేశంలో తక్కువ మంది ప్రజలు మాత్రమే శ్రామిక శక్తిగా ఉంటారు. యువత ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు ఆర్థిక ప్రగతి సాధిస్తాయి. వృద్ధ జనాభా ఎక్కువ ఉన్న రాష్ట్రాల్లో శ్రామిక శక్తి తక్కువగా ఉండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. సంప్రదాయ ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. వృద్ధులు ఒంటరిగా మిగిలిపోయి ప్రభుత్వంపైనో, సేవా సంస్థలపైనో ఆధారపడాల్సి వస్తోంది.

**భవిష్యత్ కోసం చర్యలు తీసుకోవాలి**

ఇప్పటికీ దేశంలో యువ జనాభా ఎక్కువగానే ఉన్నా.. వృద్ధ జనాభాలో పెరుగుదల, పిల్లల జనాభా తగ్గుదల ఓ హెచ్చరికగా నిపుణులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వృద్ధుల జనాభా అధికంగా ఉన్న చైనా, జపాన్, యూరప్ దేశాల సరసన భారత్ కూడా చేరడానికి ఎంతో సమయం పట్టదంటున్నారు. వృద్ధులకు సదుపాయాలు కల్పిస్తూనే, యువ జనాభా పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.

## చైనాతో సరిహద్దు వివాదమే అతిపెద్ద సవాల్

న్యూఢిల్లీ

అమెరికా టారిఫ్‌ల తర్వాత చైనాతో భారత్ బంధం క్రమంగా బలపడుతున్న నేపథ్యంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ చైనాతో సరిహద్దు వివాదమేనని చెప్పారు. ఈ వివాదం కొనసాగుతూనే ఉంటుందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పాకిస్తాన్ చేసున్న తెరచాటు యుద్ధం కూడా మనకు సమస్యాత్మకంగానే మారిందని తెలిపారు.  మన రెండు ప్రత్యర్థి దేశాలు అణ్వాయుధాలు కలిగిన దేశాలేనని గుర్తుచేశారు. ఆయా దేశాలకు వ్యతిరేకంగా ఆపరేషన్లు నిర్వహించే విషయంలో వాటివద్దనున్న అణ్వాస్త్రాలు మనకు ఒక సవాల్‌గానే ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో శుక్రవారం ఓ కార్యక్రమంలో అనిల్ చౌహాన్ మాట్లాడారు. పొరుగు దేశాల్లో అస్థిర పరిస్థితులు నెలకొనడం భారత్‌కు ఆందోళనకరమేనని చెప్పారు.  అక్కడ సామాజిక, రాజకీయ, ఆర్థికపరమైన అస్థిరత, అశాంతి ఏర్పడిందని పేర్కొన్నారు. భారత్‌ను ఎలాగైనా దెబ్బకొట్టాలన్న లక్ష్యంతో పాకిస్తాన్ వ్యవహరిస్తోందని వెల్లడించారు. వెయ్యి సార్లు యుద్ధం చేసైనా భారత్‌కు గాయపర్చాలన్నది పాకిస్తాన్ విధానమని చెప్పారు. ప్రత్యక్షంగా ఎదుర్కొనే ధైర్యం లేక తెరచాటు యుద్ధం చేస్తోందన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌పై మనమే పైచేయి సాధించామన్నారు.  ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పకుండా భారత సైనిక దళాల చేతులు కట్టేశారంటూ వస్తున్న ఆరోపణలను అనిల్ చౌహాన్ ఖండించారు. మన సైన్యానికి ప్రభుత్వం అన్ని స్థాయిల్లో పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని స్పష్టంచేశారు. దాడులకు ప్లానింగ్‌తోపాటు లక్ష్యాలను నిర్దేశించుకోవడాన్ని మన దళాలకే అప్పగించినట్లు పేర్కొన్నారు.  ఆపరేషన్ సిందూర్ లక్ష్యం పాక్‌పై కేవలం ప్రతీకార దాడి కాదని.. మన సహనానికి రెడ్ లైన్ ఏమిటో ప్రత్యర్థికి చూపించడమేనని వ్యాఖ్యానించారు. ఆ రెడ్ లైన్ దాటితే పరిణామాలు ఎలా ఉంటాయో పాకిస్తాన్‌కు తెలిసొచ్చిందని ఉద్ఘాటించారు.  భవిష్యత్తులో యుద్ధక్షేత్రాల్లోని పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇప్పటినుంచే సన్నాహాలు చేపట్టాల్సిన అవసరం ఉందని అనిల్ చౌహాన్ చెప్పారు.  ఆధునిక కాలంలో యుద్ధరీతులు నానాటికీ మారిపోతున్నాయని, హైటెక్నాలజీ రంగ ప్రవేశం చేస్తోందని అన్నారు. సైబర్, అంతరిక్ష యుద్ధాలు కూడా జరుగుతాయన్నారు. సవాళ్లు అనేవి ఈ క్షణానికి సంబంధించినవి కాదని... అవి భిన్న కాలాల్లో భిన్న రూపాల్లో ఉంటాయని వ్యాఖ్యానించారు. ఎలాంటి సవాల్ అయినాసరే ఎదిరించడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

## స్మార్ట్ టీచర్ల అవసరమే ఎక్కువ

న్యూఢిల్లీ




విద్యార్థుల పురోభివృద్ధిని ఎప్పటికప్పుడు కనిపెడుతూ వారికి చదువుపై ఆసక్తిని పెంపొందించే స్మార్ట్ టీచర్ల అవసరం ఎంతో ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చెప్పారు. ఇటువంటి ఉపాధ్యాయులే దేశం, సమాజం అవసరాలకు అనుగుణంగా వ్యవహరించే సమర్థులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతారన్నారు. వివేకవంతులైన ఉపాధ్యాయులు పిల్లల్లో ఆత్మగౌరవం, భద్రతా భావాన్ని పెంపొందించడానికి కృషి చేస్తారన్నారు. శుక్రవారం రాష్ట్రపతి ముర్ము విజ్ఞానభవన్‌లో జరిగిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విశేష సేవలందించిన 60 మందికి పైగా ఉపాధ్యాయులను సన్మానించారు. స్మార్ట్ బ్లాక్ బోర్డులు, స్మార్ట్ క్లాస్‌రూంలు, ఇతర అత్యంత ఆధునాతన స్కూళ్లు, ఉన్నత విద్యా సంస్థల కంటే ఎక్కువగా స్మార్టు టీచర్లే ముఖ్యమని అనంతరం ఆమె తెలిపారు. ఉపాధ్యాయినిగా గడిపిన సమయమే తన జీవితంలో అత్యంత అర్థవంతమైందిగా భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. విద్యార్థి నడవడికను తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుని ప్రాథమిక కర్తవ్యమని చెప్పారు. విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను జీవితాంతం గుర్తుంచుకోవడం, కుటుంబం, సమాజం, దేశానికి ప్రశంసనీయమైన సేవలందించడమే విద్యార్థులిచ్చే అతిపెద్ద కానుక అని రాష్ట్రపతి ముర్ము అన్నారు.  అవార్డుల ప్రదానోత్సవానికి ముందుగా ప్రధాని మోదీ ఉత్తమ అధ్యాపకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన సరదాగా వారితో..'విద్యార్థులకు ఉపాధ్యాయులు హోం వర్క్ ఇవ్వడం సహజం. నేను కూడా మీ అందరికీ ఒక హోం వర్క్ ఇవ్వాలనుకుంటున్నా. అదేమంటే.. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం. మేక్ ఇన్ ఇండియా, ఒకల్ ఫర్ లోకల్ ఉద్యమానికి సారథులుగా ఉండటం..'అని పేర్కొన్నారు.

# వివాదాల పరిష్కారానికి..
# మధ్యవర్తిత్వం మేలైన మార్గం

విశాఖపట్నం

'ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ ఓ మూలస్తంభం. రాజ్యాంగపరమైన హక్కుల్ని, చట్టాన్ని కాపాడే అత్యంత కీలకమైన వ్యవస్థ. ఆలస్యమైనా న్యాయం దక్కుతుందనే నమ్మకం ప్రతి పౌరుడికీ ఉంది. భారత్ అత్యంత వేగంగా సంస్కరణలను అమలుచేస్తోంది. ఏపీలో భారీ పెట్టుబడులు వస్తున్నాయి. ప్రతిష్ఠాత్మక సంస్థలు కార్యకలాపాలు ప్రారంభిస్తున్నాయి. ఈ తరుణంలో వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం లాంటి ప్రత్యామ్నాయ న్యాయవ్యవస్థలు రావాలి. మధ్యవర్తిత్వం భారత్‌కు కొత్తేమీ కాదు. పురాణాల్లో శ్రీకృష్ణుడు సమర్థుడైన మధ్యవర్తిగా వ్యవహరించారు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శుక్రవారం విశాఖ వేదికగా ది ఏషియన్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ (ఏసీఐఏఎం), ట్రై లీగల్, భోపాల్ నేషనల్ లా వర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు చంద్రబాబు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహ, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, భోపాల్ నేషనల్ లా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎస్.సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ జస్టిస్‌తోనే సత్వర న్యాయం అందుతుందని వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ–ఫైలింగ్, మొబైల్ అప్‌డేట్స్ లాంటి సాంకేతికతను అమలుచేయాలని చెప్పారు.




**విశాఖలో ఏడీఆర్ సెంటర్**

మీడియేషన్‌పై చంద్రబాబు మాట్లాడుతూ 'గతంలో పూర్వీకులు, గ్రామపెద్దలు సమర్థంగా మీడియేషన్ నిర్వహించారు. మా తండ్రి 20 గ్రామాల ప్రజలకు మధ్యవర్తిగా సమస్యలు పరిష్కరించేవారు. విశాఖలో ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ (ఏడీఆర్) ఎకోసిస్టం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇప్పటికీ చాలామంది కోర్టులకు వెళ్లడం అవమానంగా భావిస్తున్నారు. దీనికి మధ్యవర్తిత్వం చక్కటి పరిష్కారం' అని చెప్పారు. ఇటీవల జరిగిన జాతీయసర్వేలో మహిళలకు అత్యంత భద్రతగల నగరంగా విశాఖ మొదటి స్థానంలో నిలిచింది. అయితే, 'పురుషుల రక్షణకు కూడా' అంటూ చంద్రబాబు చమత్కరించడంతో సదస్సులో నవ్వులు విరిశాయి. 'నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోంది. 2038 నాటికి రెండో ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మొదటిస్థానంలో నిలుస్తుంది' అని పేర్కొన్నారు.

**నిజాయతీయే కీలకం**

వివాదాలను గౌరవంగా పరిష్కరించడానికి మధ్యవర్తిత్వం కీలకమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 'నిజాయతీతో కూడిన మధ్యవర్తిత్వం నిష్పాక్షికంగా వివాదాలను పరిష్కరించగలదు. సాంకేతిక అభివృద్ధి.. వివాదాల పరిష్కారానికి దోహదం చేసేదిగా ఉండాలి. ఏఐని ఉపయోగించుకుని వివాదాలను వారి ముంగిటే పరిష్కరించేలా ఉండాలి. గృహహింస, ఇతర కేసులు సైతం మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించగలిగితే న్యాయస్థానాలపై ఒత్తిడి తగ్గుతుంది' అని చెప్పారు.

**ప్రజల ఆకాంక్షలకు దగ్గరగా..**

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ మాట్లాడుతూ.. 'ఆంధ్రప్రదేశ్ లాంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాలి. ప్రజాకాంక్షలకు దగ్గరగా మధ్యవర్తిత్వం ఉన్నప్పుడు అది వివాదాల పరిష్కారానికి సాధనంగా ఉపకరిస్తుంది. భారతావనిలో ఇప్పటికీ వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఓ కీలక సాధనం. మనసుతో ఆలోచించి ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం అందించడమే మధ్యవర్తిత్వ ప్రధాన ఉద్దేశం' అని తెలిపారు.

**చాలా నైపుణ్యం కావాలి**

ఏపీ హైకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ మాట్లాడుతూ... 'ప్రస్తుతం రాష్ట్రంలో 650 మంది జడ్జిలున్నారు. కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు మరో 800 మంది అవసరం. మధ్యవర్తిత్వ నిపుణులను తయారుచేసేందుకు శిక్షణ ఇవ్వాలి. ఈ రంగంలోకి విశ్రాంత న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు వస్తున్నారు. దీనికో ప్రత్యేకమైన యంత్రాంగం ఉండాలి' అన్నారు. భోపాల్ నేషనల్ లా వర్సిటీ వైస్ ఛాన్సలర్, సదస్సు నిర్వాహక కార్యదర్శి ఎస్.సూర్యప్రకాశ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ టీం ఆచార్య సూర్యరాజు, రెంటాల చిత్ర, ఎంపీలు శ్రీభరత్, సీఎం రమేశ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్బిట్రేషన్ కోసం ఏసీఐఏఎం రెండు, ఎన్ఎల్ఐయూ రెండు ఒప్పందాలు చేసుకున్నాయి.

## నా లైఫ్ టీచర్ చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

డీఎస్సీలతో 1.80 లక్షల ఉపాధ్యాయులను నియమించారు. మెగా డీఎస్సీని సెప్టెంబరులోనే పూర్తి చేయనున్నాం. మన పిల్లలకు గణితం, భాషా సబ్జెక్టుల్లో బేసిక్స్ రావాలి. పిల్లలకు బ్రిడ్జి కోర్సులు అవసరం. పోటీ పరీక్షల్లో పెద్ద ఎత్తున ర్యాంకులు సాధించాలి. విద్యలో దిల్లీ మేజిక్ చేస్తోందని అందరూ అంటున్నారు. ఇకపై ఆ విషయంలో ఎవరైనా ఏపీ గురించే మాట్లాడాలి" అని లోకేశ్ అన్నారు.

**ఆద్యంతం ఆహ్లాదంగా..**

ఈ వేడుకలో టీచర్లను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నవ్వులతో ముంచెత్తారు. విద్యార్థిగా చిన్ననాటి జ్ఞాపకాలను లోకేశ్ పంచుకున్నారు. తనది రౌడీ బ్యాచ్, గోల బ్యాచ్ అని.. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో భవిష్యత్తును తీర్చిదిద్దుకున్నానని చెప్పారు. కొన్ని అంశాల్లో వెనుకబడితే నేడు మంత్రిగా ఉన్న నారాయణను పిలిపించి బ్రిడ్జి కోర్సుల్లో శిక్షణ ఇప్పించారని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. చంద్రబాబు సైతం లోకేశ్ చదువు గురించి నవ్వుతూ ప్రస్తావించారు. లోకేశ్‌కు చదువు చెప్పించిన ఘనత తన భార్యదేనంటూ క్రెడిట్ భువనేశ్వరికి కట్టబెట్టారు. తొలిసారి సీఎం అయినప్పుడు ఐఐటీ రామయ్యతో ఎదురైన అనుభవాలను చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఓ సీటు కోసం సిఫారసు చేస్తే రామయ్య తిరస్కరించారని, అయినా తనపై కోపం రాలేదని పేర్కొన్నారు.

## కూటమి నేతల్లో ఓవర్ కాన్ఫిడెన్స్

విజయవాడ

అత్యధిక స్థానాలు గెలిచినప్పుడు అతి విశ్వాసం ఎక్కువగా ఉంటుంది. ఇక మనకు తిరుగేలేదనిపిస్తుంది. మరో కొన్ని దశాబ్దాల పాటు తమదే విజయం అని భ్రమిస్తుంది. అది ఎవరికైనా అంతే జరగుతుంది. అంతా ఫీల్ గుడ్ ఫ్యాక్టరే కనపడుతుంది. గతంలో వైసీపీ అధినేత జగన్ కూడా 151 నియోజకవర్గాల్లో గెలుపు సాధించగాలనే ఆయనను ఎవరూ పట్టుకోలేకపోయారు. ఇక మరో ముప్పయేళ్లు తానే సీఎం అని చెప్పుకొచ్చారు. టీడీపీ పూర్తిగా పతనమయిందని కూడా వ్యాఖ్యానించారు. ఇప్పుడు కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు అదే తరహాలో కనిపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను చూసి 2029 ఎన్నికల్లోనూ తమదే విజయం అని గట్టిగా నమ్ముతున్నారు. తాము చేస్తున్నసంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి తమను మరోసారి అందలం ఎక్కిస్తుందని గుడ్డి నమ్మకంతో ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవు. ఎమ్మెల్యేలపై ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. చంద్రబాబు ఎంత కష్టపడినా, పవన్ కల్యాణ్ తాను నీతి నిజాయితీగా ఉన్నానని చెబుతున్నప్పటికీ లోకల్ పాలిటిక్స్ కూటమిని గెలుపుదిశగా నడిపించలేవన్న విషయాన్ని గ్రహించాలి. ఎమ్మెల్యేలు చేస్తున్న పనికి ఏం చర్యలు తీసుకున్నప్పటికీ రానున్న ఎన్నికల్లో గెలుపు అనేది చాలా కష్టమేనని రాజకీయ విశ్లేషకులు సయితం అంగీకరిస్తున్నారు. ఎందుకంటే ఎమ్మెల్యేలను మార్చినా, వారి ప్రభావం ఖచ్చితంగా నియోజకవర్గంలో పడుతుందని గత ఎన్నికల్లో వైసీపీ అధినేత తీసుకున్న నిర్ణయాలే ఉదాహరణ అని గుర్తుంచుకుంటే మంచిది. గత ఎన్నికల్లో 164 స్థానాల్లో కూటమి గెలిచిన తర్వాత ఎక్కువమంది నియోజక వర్గ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గానికి సామంతరాజుగా మారిపోయారు. అక్కడ చంద్రబాబు, లోకేశ్ ఆదేశాలు చెల్లుబాటు కావు. ప్రతిపక్ష బలహీనంగా ఉండటంతో చంద్రబాబు గుడ్డినమ్మకంతో ముందుకు వెళుతున్నారు. పవన్ కల్యాణ్ కూడా వైసీపీని ఇక అధికారంలోకి రానిచ్చేది లేదని బీరాలు పలుకుతున్నారు. కాని 2024 వరకూ ఆ మాటలను జనం నమ్మారు. ఇక పవన్ కల్యాణ్ మాటలను కూడా జనం విశ్వసించే పరిస్థితుల్లో లేరన్నది వాస్తవం. ఎంత చెప్పినా, ఎన్ని శపథాలు చేసినా.. ఎంత గ్లామర్ ఉన్నప్పటికీ రాజకీయాలనేవి అందలం ఎక్కించినంత సులువుగానే కిందకు పడేస్తాయన్నవిషయాన్ని మరచి ఇద్దరు నేతలు వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ బలంగా వినపడుతున్నాయి. ఎంత బాగా పరిపాలన చేసినా.. ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా.. ఇదిగో అభివృద్ధి అని చాటి చెప్పినా ప్రజలు మార్పు కోరుకుంటారు. అది చంద్రబాబును, పవన్ కల్యాణ్ ను చూసి ఓటెయ్యరు. తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఈ ఐదేళ్ల పాటు వ్యవహరించిన తీరును బేరీజు వేసుకుని జనం ఓట్లేస్తారు. పథకాలు ఎవరు వచ్చినా ఇస్తారు. అభివృద్ధి అనేది ఎవరు వచ్చినా జరుగుతుందన్న నమ్మకం జనంలో ఉంటుంది. అదే సమయంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేలను చూసి మాత్రమే ఒక నిర్ణయానికి వచ్చేస్తారు. అది పార్టీలకు శాపంగా

# రాష్ట్రం మీ జాగీరా?



-మొదటిపేజీ తరువాయి

అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 కంటే ముందు మూడు దఫాలుగా సీఎం ఉన్న మీరు ప్రభుత్వ రంగంలో ఒక్క మెడికల్ కాలేజీ అయినా పెట్టారా.. అని నిలదీశారు. కనీసం ఆ ఆలోచనైనా చేశారా అంటూ నిప్పులు చెరిగారు. తమ ప్రభుత్వ ఐదేళ్ల అతి కొద్ది కాలంలోనే తాము ప్రభుత్వ రంగంలో పెట్టిన 17 కాలేజీల్లో ఐదు చోట్ల క్లాసులు ప్రారంభమయ్యాయని, ఎన్నికలు ముగిశాక మరో చోట అడ్మిషన్లు జరిగాయని గుర్తు చేశారు. మిగిలిన పనులు మీరు బాధ్యతగా ముందుకు తీసుకెళ్లి ఉంటే గతేడాది మరో ఐదు.. ఈ ఏడాది మరో 7 కాలేజీల్లో క్లాసులు ప్రారంభమయ్యేవి కాదా? అంటూ సీఎం చంద్రబాబును నిలదీశారు. వాటిని ముందుకు తీసుకెళ్లకుండా ఈ రాష్ట్రానికి ఎందుకు ద్రోహం చేస్తున్నారంటూ సూటిగా ప్రశ్నించారు. తాము పెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను స్కాంల కోసం నిన్న (గురువారం) కేబినెట్లో ప్రైవేటుపరం చేస్తారా..? ఇది అవినీతిలో మీ బరితెగింపునకు నిదర్శనం కాదా? అంటూ దెప్పి పొడిచారు. దీంతో మీరు చరిత్రహీనుడిగా నిలిచిపోతారని స్పష్టం చేశారు. ఇన్ని పాపాలు చేస్తున్న మిమ్మల్ని ప్రజలు క్షమించరని హెచ్చరించారు. తాము అధికారంలోకి రాగానే ఈ నిర్ణయాలను రద్దు చేస్తామని, ఈ కాలేజీలను మళ్లీ ప్రభుత్వ రంగంలోకే తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఏమన్నారంటే..

' చంద్రబాబు గారూ.. అనుకున్నంత పని చేశారు. సంపద సృష్టిస్తానని ఎన్నికలకు ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆస్తులను పప్పుబెల్లాల మాదిరిగా మీ వాళ్లకు కమీషన్ల కొరకు దోచిపెడుతున్నారు. మేం పెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను స్కాంల కోసం కేబినెట్లో ప్రైవేటుపరం చేస్తూ నిర్ణయం తీసుకోవడం అవినీతిలో మీ బరితెగింపునకు నిదర్శనం. రాష్ట్రానికి శాశ్వతంగా చేస్తున్న అన్యాయం. ప్రజల ఆస్తులను దోచుకున్న వ్యక్తిగా ఇదివరకే మీకు పేరు ఉంది. దీంతో చరిత్రహీనుడిగా మీరు నిలిచిపోతారు చంద్రబాబు గారూ. ప్రజల కోసం కాకుండా దోపిడీ కోసం నిర్ణయాలు తీసుకోవడానికే మీరు మంత్రివర్గ సమావేశాలు పెట్టుకుంటున్నట్టుగా ఉంది.

' 1923 నుంచి 2019 వరకు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 11. పద్మావతి అటానమస్ కాలేజీతో కలుపుకుంటే మొత్తం 12. 2019కి ముందు మూడు దఫాలు సీఎంగా ఉన్న మీరు, ప్రభుత్వ రంగంలో ఒక్క మెడికల్ కాలేజీ అయినా పెట్టారా? కనీసం ఆ ఆలోచన చేశారా? మీరెలాగూ చేయలేదు. కనీసం మా ఐదేళ్ల అతికొద్ది కాలంలో మేము పెట్టిన 17 కాలేజీల్లో 5 చోట్ల కాలేజీలు పూర్తయి, క్లాసులు కూడా ప్రారంభం అయ్యాయి.

ఎన్నికలు ముగిశాక మరో చోట అడ్మిషన్లు కూడా జరిగాయి. మిగిలిన పనులు మీరు బాధ్యతగా ముందుకు తీసుకెళ్లి ఉంటే, గత ఏడాది మరో 5, ఈ ఏడాది మరో 7 కాలేజీల్లో కూడా క్లాసులు స్టార్ట్ అయ్యేవి కదా? మరి వాటిని ముందుకు తీసుకెళ్లకుండా ఈ రాష్ట్రానికి ఎందుకు ద్రోహం చేస్తున్నారు? ప్రస్తుతం ఈ కాలేజీల రాకతో అక్కడ అమాంతంగా విలువ పెరిగిన ఆ కాలేజీల భవనాలు, భూములు కొట్టేయడానికి మీరు వేసిన ప్లానే కదా ఇది? అవినీతి కోసం ఇంతగా తెగిస్తారా?

' మా ప్రభుత్వం వచ్చే నాటికి రాష్ట్రంలో ఉన్న ఎంబీబీఎస్ సీట్లు 2,360. ఈ కొత్త మెడికల్ కాలేజీల ద్వారా సీట్లు మరో 2,550 పెరిగి, 4,910కి చేరుకుంటాయి. మేం పూర్తి చేసి, క్లాసులు ప్రారంభించడంతో కొత్తగా సుమారు 800 సీట్లు భర్తీ కూడా అయ్యాయి. వైద్య విద్యలో ఇదొక అద్భుత కార్యక్రమం అయినప్పుడు దీన్ని దెబ్బ తీయడం ఎంత వరకు సమంజసం? రాష్ట్రంలో అభివృద్ధికి, అత్యాధునిక వైద్యానికి చిరునామాగా నిలిచిన కాలేజీల్లో సగం సీట్లు ఉచితంగా, మరో సగం సీట్లు ప్రైవేటు వాళ్లతో పోలిస్తే తక్కువ ఫీజుతో విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి కదా? కళ్ల ముందే ఫలితాలు కనిపిస్తున్నా, ఈ కాలేజీలను ఎందుకు నాశనం చేస్తున్నారు? ఇక్కడ సరిపడా మెడికల్ సీట్లు లేక పోవడంతో తమ పిల్లలను డాక్టర్లుగా చూడాలనుకుంటున్న తల్లిదండ్రులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఇక్కడ ప్రయివేటు మెడికల్ సీట్లు కొనే స్తోమత లేక, ఉన్న కొద్దిపాటి ఆస్తులు అమ్మి ఇతర రాష్ట్రాలకు, జార్జియా, ఉక్రెయిన్, రష్యా, పిలిప్పైన్స్ లాంటి ఇతర దేశాలకు పంపిస్తున్న మాట వాస్తవం కాదా?

ఇలాంటి పరిస్థితుల్లో కూడా పులివెందుల కాలేజీకి ఎన్ఎంసీ (నేషనల్ మెడికల్ కౌన్సిల్) మెడికల్ సీట్లు ఇస్తే, వద్దంటూ మీరు లేఖ రాసినప్పుడే మీ కుట్ర ఏంటో బయటపడింది. పేదలకు ఆ జిల్లాలోనే ఉచితంగా సూపర్ స్పెషాలిటీ సేవలు అందాలన్న గొప్ప ఉద్దేశాన్ని నిలువునా దెబ్బ కొడుతున్నారెందుకు చంద్రబాబు గారూ?

' ప్రతి జిల్లాలో వైద్య ఆరోగ్య రంగంలో ప్రైవేటు ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ రంగం కూడా ఉండాలని, అప్పుడే అక్కడ ఈ కొత్త కాలేజీల వల్ల అందుబాటులోకి వచ్చే ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ స్టూడెంట్లు, వివిధ రంగాల్లో ఫ్యాకల్టీలు, సూపర్ స్పెషాల్టీ సేవల కారణంగా మంచి మెడికల్ విద్యతోపాటు, ప్రజలకు కూడా వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని తెలియదా? అప్పుడే ప్రభుత్వ రంగం, ప్రైవేటు ఆస్పత్రులు.. రెండూ సమతుల్యతతో, స్వయం సమృద్ధితో పని చేస్తాయన్న కనీస జ్ఞానం లేదా? లంచాల కోసం, కమీషన్ల కోసం కక్కుర్తితో ప్రజల ఆస్తులను ఇలా మీ వాళ్లకు పందేరం చేస్తారా? ఈ రాష్ట్రం మీ జాగీరు అనుకుంటున్నారా? ఎప్పటికీ మీరే కుర్చీలో ఉంటారని కలలు కంటున్నారా?

' రాష్ట్ర ప్రజలకు సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని కూడా మీరు బతకనివ్వలేదు కదా చంద్రబాబు గారూ.. నెట్‌వర్క్ ఆస్పత్రులకు నెలకు ఇవ్వాల్సిన దాదాపు రూ.300 కోట్ల చొప్పున ఈ 15 నెలల్లో రూ.4,500 కోట్లకు గాను, కేవలం రూ.600 కోట్లు మాత్రమే ఇచ్చారు. దాదాపు రూ.4,000 కోట్లు ఎగ్గొట్టి, పేదవాడి ఆరోగ్య భద్రతను భ్రష్టు పట్టించారు. వైద్యం ఖర్చు రూ.వేయి దాటితే 3,257 ప్రొసీజర్లకు ఉచిత వైద్యం అందించేలా, రూ.25 లక్షల వరకు ప్రభుత్వమే ఉచితంగా భరించేలా ప్రజల కోసం తీసుకొచ్చిన గొప్ప ఆరోగ్యశ్రీ పథకాన్ని నాశనం చేశారు. చివరకు ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తికి ఆ విశ్రాంతి సమయంలో నెలకు రూ.5 వేలు అందించే 'ఆరోగ్య ఆసరా'ను కూడా సమాధి చేశారు. దీనికి సంవత్సరానికి ఇవ్వాల్సిన రూ.450 కోట్లు, ఈ 15 నెలలకుగాను దాదాపుగా రూ.600 కోట్లు పూర్తిగా ఎగ్గొట్టేశారు.

' ఆరోగ్యశ్రీ బాధ్యత నుంచి మీరు తప్పుకుని ప్రైవేటుకు ఇవ్వడం, అదో ఘన కార్యంగా ప్రచారం చేయించుకోవడం సిగ్గుగా లేదా? మా ప్రభుత్వ హయాంలోనే సంవత్సరాదాయం రూ.5 లక్షల లోపు ఉన్న వారందరికీ వర్తింప చేయడం ద్వారా మొత్తంగా రాష్ట్రంలో 95% కుటుంబాలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చాం. ఇది వాస్తవం కాదా? ఇక మీరు కొత్తగా చేసేది ఏముంది? మీ ఎల్లో మీడియాలో మోసం చేయడానికి డబ్బా కొట్టుకోవడం ఏంటి?

ఒక్కోచోట, ఒక్కోమాదిరిగా మోసం చేసేందుకు ప్రచారం చేస్తున్నారు. అసలు మీ ఇన్సూరెన్స్ పథకం పరిధి రూ.2.5 లక్షలకేనా? లేక రూ.25 లక్షలకా? అసలు ఈ 3,257 ప్రొసీజర్లు అంటే.. ఆపరేషన్ల ఖర్చు రూ.25 లక్షలదాకా ఉచితం అంటే అప్పుడు ప్రభుత్వం కట్టాల్సిన ప్రీమియం ఏ రూ.5 వేల కోట్లో దాటుతుంది. ఇక్కడ ఆరోగ్యశ్రీ కింద రూ.3,600 కోట్లు ఖర్చు చేయడానికే మనసు లేనివారు... ఇక రూ.5 వేల కోట్లు ప్రీమియంగా ఖర్చు చేస్తారా? ఇది నమ్మదగ్గ విషయమేనా? అంటే దీని అర్థం మళ్లీ మోసం.

' ఒక బాధ్యతగా ప్రభుత్వం చేసే పనికీ, ప్రైవేటు కంపెనీలు చేసే పనికీ తేడా ఉంటుంది కదా చంద్రబాబు గారూ. దేశంలో అనేక ఆరోగ్య బీమా సంస్థల నుంచి క్లెయిముల పరిష్కారంలో వస్తున్న ఇబ్బందులు తెలియనివా? లాభాలు లేకుండా వారు ఇన్సూరెన్స్ వ్యాపారం చేస్తారా? కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చినప్పుడు అన్ని ఆరోగ్య బీమా కంపెనీలు, ప్రైవేటు ఆస్పత్రులు చేతులెత్తేస్తే.. రాష్ట్ర ప్రభుత్వమే ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా చికిత్స అందించింది.

ఇప్పుడు అలాంటి వెసులుబాటు ఉంటుందా? చికిత్సల జాబితాలో లేకపోయినా, ఏ కొత్త వ్యాధి అయినా ప్రభుత్వం తన విచక్షణాధికారాన్ని వినియోగించుకుని వెంటనే ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు అందించే అవకాశాన్ని ప్రజలు ఇప్పుడు కోల్పోతారు కదా.. కేవలం ప్రీమియం పేరిట మీ మనుషులకు చెందిన కంపెనీలకు దోచిపెట్టడానికే మీ ఈ నిర్ణయాలనే ఆరోపణలకు మీ సమాధానం ఏంటి?

' చంద్రబాబు గారూ.. ఇన్ని పాపాలు చేస్తున్న మిమ్మల్ని ప్రజలు క్షమించరు. ఇప్పటికే మీ పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. మేం అధికారంలోకి రాగానే ఈ నిర్ణయాలను రద్దు చేస్తాం. ఈ కాలేజీలను తిరిగి ప్రభుత్వ రంగంలోకి తెచ్చుకుంటాం.

# రైతులను విస్మరించిన కూటమి ప్రభుత్వం

**వ్యవసాయ రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యం**
**యూరియా కొరతతో రైతులు విలవిల**
**9 న ఆర్డీవో కార్యాలయం లేక నిరసన**
**గిట్టుబాటు ధర లేక అన్నదాతల అవస్థలు**
**మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి**



**స్వర్ణ సాగరం ఓజిలి, సెప్టెంబర్ 05:**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను విస్మరించిందని, వారి సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓజిలి మండలం కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి లు పేర్కొన్నారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలో మాజీ మండల కన్వీనర్ దేసిరెడ్డి మధుసూదన్ రెడ్డి నివాసంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోని అక్రమార్కులు యూరియాను బ్లాక్ మార్కెట్కు తరలించి సొమ్ము చేసుకోవడం కారణంగా యూరియా కొరత ఏర్పడి రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. జగనన్న పరిపాలనలో గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలలో మార్కెట్ ధర కంటే 50 రూపాయల తక్కువతో రైతులకు సకాలంలో యూరియాను పంపిణీ చేశారని తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో ఎప్పుడు యూరియా కొరత లేదని, యూరియా కోసం రైతులు రోడ్లు ఎక్కిన సందర్భాలు లేవని చెప్పారు. కూటమి ప్రభుత్వం నాయకులు యూరియాను కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్కు తరలించడం కారణంగానే యూరియా రైతులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల సమస్యలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. రైతులకు వరి విత్తనాలు, పచ్చిరొట్ట విత్తనాలు, ఎరువులు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వరి ధాన్యం కు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాకుండా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి నిరసిస్తూ ఈనెల 9 తేదీన సూళ్లూరుపేట నియోజకవర్గ కేంద్రంలో వినాయకుడి గుడి వద్ద నుంచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయం చేరుకుని ఆర్డీవో కిరణ్మయి కు వినతిపత్రం అందించినట్లు చెప్పారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లేందుకు నిరసన కార్యక్రమం చేపడుతున్నందున ఓజిలి మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొక్కపాటి వెంకట ప్రసాద్, ఓజిలి నారాయణ, దేవా రెడ్డి అఖిల్ రెడ్డి, శ్రీపతి ముత్యాలయ్య, శ్రీపతి వెంకట కృష్ణయ్య, పరస శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబుకే సాధ్యం





**అట్టహాసంగా పిఏసిఎస్ అధ్యక్షులు దార అంకయ్య, డైరెక్టర్లు అలిమిలి మల్లికార్జున్ రెడ్డి, కొండూరు రవీంద్ర రాజుల ప్రమాణ స్వీకారం**
**పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**

**స్వర్ణ సాగరం ఓజిలి సెప్టెంబర్ 05:**

రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. మండలంలోని కురుగొండ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా డాక్టర్ దారా అంకయ్య, డైరెక్టర్లు అలిమిలి మల్లికార్జున్ రెడ్డి, కొండూరు రవీంద్ర రాజులు ప్రమాణ స్వీకారం శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. నూతనంగా పిఏసిఎస్ అధ్యక్షునిగా దారా అంకయ్య, డైరెక్టర్లు మల్లికార్జున్ రెడ్డి, రవీంద్ర రాజులకు ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం సహకార సంఘం సీఈఓ ఏకాంబరం రవీంద్రయ్య శ్రీమాన్ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార సంఘం పరిధిలోని గ్రామాల రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను రైతులకు అందిస్తుందన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ ప్రజలకు అండదండలుగా సీఎం చంద్రబాబు నాయుడు ఉంటున్నాడని తెలియజేశారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ప్రజలంతా మద్దతుగా నిలవాలన్నారు. సహకార సంఘం పరిధిలో రైతులకు ఎరువులు విత్తనాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని పిఏసిఎస్ అధ్యక్షుడు దారా అంకయ్య తెలియజేశారు. రైతులకు రబీ సీజనకు ఎరువులను అందుబాటులోకి తీసుకొని వస్తామని హామీ ఇచ్చారు. కురుగొండ గ్రామంలో కోటి 30 లక్షలతో అభివృద్ధి పనులను చేశామని గుర్తు చేశారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైన్లు, చెరువు కట్ట పనులకు విరివిగా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. కురుగొండ గ్రామ అభివృద్ధికి ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పలువురు నాయకులు శ్రీమాన్ కమిటీ సభ్యులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఏఎంసీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, నాయకులు దారా అంకయ్య, గోపాల్ రెడ్డి, ధనంజయ రెడ్డి, అనుబోలు రవీందర్ రెడ్డి, కే శ్రీనివాసులురెడ్డి, పాడి వెంకటసుబ్బయ్య, మహిళా అధ్యక్షురాలు కూచివాడ పవిత్రా రెడ్డి, కంకణాలు సత్య వరప్రసాదరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఫ్రాంక్లిన్, ఎల్లు సుధాకర్, కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట ఎంపీ మిదున్ రెడ్డి విడుదలకై ప్రత్యేక పూజలు

**అధర్మంపై ధర్మమే గెలుస్తుందని వైకాపా నేత చిందేపల్లి వెల్లడి**



**పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 5.**

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిదున్ రెడ్డి జైలు నుంచి విడుదల కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చిందేపల్లి మధుసూదన్ రెడ్డి మంగళవారం స్వగ్రామం పుల్లూరులో గ్రామ దేవత ఆలయం నందు ప్రత్యేక పూజలు చేపట్టారు. గ్రామదేవత పుల్లూరమ్మ ఆలయం నందు కుంకుమ అర్చన పూజలు, అభిషేక పూజలు నిర్వహించి కర్పూర హారతులు పట్టారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి ధూప దీప నైవేద్యముల సమర్పించారు. ఆలయ అర్చకుల మంత్రచ్చారణలు నడుమ అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పేదల ఆశాజ్యోతి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిదిన్ రెడ్డి విడుదలకు దైవానుగ్రహం ప్రసాదించాలని పూజలు చేసి, మహిళలకు పసుపు, కుంకుమ, సారే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కుట్ర రాజకీయాలు చేస్తూ వైకాపా నేతలను అన్యాయంగా జైల్లో నిర్బంధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నప్పటికీ మంచి చేస్తారనే నమ్మకంతో రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని వివరించారు. గడిచిన కూటమి పాలనలో అధికార పార్టీ నాయకులు ఎలాంటి చర్యలకు పాల్పడుతున్నారో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యంగా ఈ నెల 9న ఉపరాష్ట్రపతి ఎన్నికలు ఉన్నప్పటికీ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లేకుండా ఎంపీ మిథున్ రెడ్డిని అన్యాయంగా అరెస్టు చేసి నిర్బంధించడం తగదన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. రాష్ట్రంలో కుట్ర రాజకీయాలు ఊపందుకుంటున్నప్పటికీ చివరికి ఆధర్మం మీద ధర్మమే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితులు ఉపాధ్యాయులు

**విశ్రాంత రెవెన్యూ అధికారి పెంచల్ రెడ్డి**



**నెల్లూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 5**

సమాజానికి హితులు ఉపాధ్యాయులు అని విశ్రాంత జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ పెంచల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా క్రాంతి నగర్ మున్సిపల్ స్కూల్లో సర్వేపల్లి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన డాక్టర్ రాధాకృష్ణ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీ నిబద్ధతతో నిస్వార్ధంగా సమాజానికి సేవ చేసేందుకు విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి కేవలం ఉపాధ్యాయులకే ఉందన్నారు. శాస్త్రవేత్తలుగా అధికారులుగా దేశ రక్షకులుగా అన్ని విధాల దేశాభివృద్ధికి అవసరమైన వ్యక్తులను తయారు చేసే మార్గదర్శకులు ఉపాధ్యాయులే అని ఆయన కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడిగా వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దాడని తత్వవేత్తగా ప్రపంచానికి మార్గదర్శకం వ హించాడన్నారు. రాజకీయ నాయకుడిగా రాష్ట్రపతిగా రాజకీయంలో సమాజంలో నైతిక విలువ ఎలా ఉండాలో సమాజానికి దశ దిశ నిర్దేశించిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అని ఆయన నివాళులర్పించారు. అందుకే మహానేడి జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహిస్తున్నామన్నారు. అతిథులు రాధాకృష్ణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భువనేశ్వర్ ప్రసాద్. జయప్రకాష్. డాక్టర్ పాతూరి అన్నపూర్ణ. గోవిందరాజుల సుభద్రాదేవి సర్వేపల్లి శివకుమార్.సతీష్ చంద్ర.దగ్గుపాటి రాధాకృష్ణ. వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# వైభవంగా వసంతోత్సవం పుష్కరి నందు త్రిశూల స్నానం



**కార్యక్రమంలో ఆలయ ఈవో పెంచల కిషోర్**

**కాణిపాకం, సెప్టెంబర్ 5 స్వర్ణ సాగరం**

వైభవంగా వసంతోత్సవం పుష్కరి నందు త్రిశూల స్నానం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం 10వ రోజు ఉదయం యాగశాల నందు పూర్ణాహుతి, వసంతోత్సవం, పుష్కరి నందు త్రిశూల స్నానం, అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, కాణిపాకం ఎస్.ఐ నరసింహులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, అర్చకులు, వేద పండితులు, మరియు ఉభయదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు ఎంపీ కార్యాలయంలో ఘనంగా గురుపూజ మహొత్సవం వేడుకలు.



**ఏలూరు,స్వర్ణసాగరం**

మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఏలూరు శాంతినగర్ లో ఉన్న ఎంపీ పుట్టా మహేష్హా కుమార్ కార్యాలయంలోహగురుపూజ మహొత్సవం వేడుక నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు,ఎంపీ సందేశం ఇస్తూ,తల్లి తండ్రి తర్వాత గురువే ప్రతి విద్యార్థికి ముఖ్యమని, నిస్వార్థంగా పనిచేస్తూ విద్యార్థులకు జ్ఞానాన్ని నేర్పుతూ,వారిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్లే గురువులను సన్మానించుకోవడం మన బాధ్యత అని అన్నారు ఈపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమకు సత్కారం ఏర్పాటు చేసిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు,నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తూ పనిచేస్తున్న పుట్టా మహేష్ కుమార్ వంటి నేత తమ ఏలూరు పార్లమెంటుకు ఎంపీగా ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు, కార్యక్రమం అనంతరం కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థీ విద్యార్థినులకు స్వీట్లు పంపిణీ చేశారు.

# పోలవరం ఎమ్మెల్యే బాలరాజు చేతులమీదుగా సియా ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంబించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**పొంగుటూరు స్వర్ణ సాగరం**

కొయ్యలగూడెం మండలం పొంగుటూరు గ్రామంలో సియా ఫిల్లింగ్ స్టేషన్ను గురువారం ఘనంగా ప్రారంభించారు, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తో కలిసి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి దిశగా ఇలాంటి సౌకర్యాలు ఏర్పడటం సంతోషకరమని తెలిపారు, ప్రజలకు మరింత సౌకర్యం కలిగేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు,కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, కుమార్,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జనసేన మండల అధ్యక్షుడు తోట రవి, పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ కిషోర్, పార్లమెంట్ ఇంచార్జ్ కృష్ణ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్, మండల బిజెపి అధ్యక్షుడు గొలిశెట్టి శ్రీనివాస్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తెల్ల గుండ్లపల్లి శేఖర్ బాబు మృతి పార్టీకి తీరని లోటు డాక్టర్ కలికిరి మురళీమోహన్ శాసనసభ సభ్యులు పూతలపట్టు



తవణంపల్లె సెప్టెంబర్-4 (స్వర్ణసాగరం)

తవణంపల్లి మండల ఎస్సీ సెల్ కమిటీ ఉపాధ్యక్షులు శేఖర్ బాబు నిన్న సాయంత్రం రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే ఈరోజు ఆయన పార్థివ దేహం పై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి అన్ని విధాలుగా పార్టీ నుండి ఆదుకుంటామని వారి తల్లిని కుటుంబ సభ్యులను భరోసా కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి,యూనిట్ ఇంచార్జ్ గాలి దిలీప్ కుమార్, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు, డైరెక్టర్ చిట్టెమ్మ అరగొండ గాంధీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి, స్థానిక ఎంపీటీసీ రాధాకృష్ణ రైతు నాయకులు ఏకాంబరం నాయుడు, స్థానిక పార్టీ నాయకులు కిరణ్ జ్ఞాను చౌదరి, శ్రీధర్ నాయుడు, సాగర్ పాల్గొన్నారు.

## 7వ తేదీ సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత



తవణంపల్లి సెప్టెంబర్ 5 (స్వర్ణసాగరం)

చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం అరగొండ గ్రామంలో వెలసిన శ్రీ అర్ధగిరి వీరాంజనేయ స్వామి దేవస్థానము నందు 7వ తేదీ సాయంత్రము పౌర్ణమి రోజు సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా 8. సెప్టెంబర్-2025 వ తేదీ ఉదయం 3 గంటల వరకు ఆలయము మూసి వేయబడునని తదుపరి ఉదయం 4 గంటలకు ఆలయం తెరసి శుద్ధి చేసి సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించిన తరువాత ఉదయం 5 గంటలకు యధావిధిగా భక్తులకు దర్శనం కల్పించబడునని మరియు పౌర్ణమి రోజు తాత్కాలికంగా సాంస్కృతిక కార్యక్రమాలు అన్నప్రసాదాలు వితరణలు నిలిపివేయబడునని ఆలయ నిర్వాహకులు, అర్చకులు తెలిపారు.

## అక్కుర్తి సర్పంచ్ మల్లాం కృష్ణయ్యను పరామర్శించారు





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలం, అక్కుర్తి గ్రామ సర్పంచ్ మల్లాం కృష్ణయ్య ఇటీవల గుండె సంబంధిత చికిత్స తర్వాత విశ్రాంతి తీసుకుంటున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకునేందుకు మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. కృష్ణయ్య ఆరోగ్యం గురించి ఆరా తీసి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చికిత్స అనంతరం పూర్తిగా కోలుకునేందుకు అవసరమైన ఆహార నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సలహాలను తప్పకుండా పాటించాలని సూచించారు. మంచి పోషకాహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని మధుసూదన్ రెడ్డి సూచించారు. కృష్ణయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో అండగా ఉండటం తమ బాధ్యత అని మధుసూదన్ రెడ్డి పేర్కొ న్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారిలో శంకర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు రాములమ్మ, ప్రభాకర్, మంగళపురి సర్పంచ్ మొద్దుముడి రవి, ఉదామలపాడు సర్పంచ్ మనోహర్, భాను ప్రకాష్ రెడ్డి, శివశంకర్, వేడం శ్యామ్, బాలసుబ్రమణ్యం, రమేష్, గంగారామయ్య, రవి, హరి, వీరయ్య, మురాగయ, టీ నాగరాజు, పెద్దగిరీ, మోడెం గంగరమయ, కమకొత్తూరు బాబీ, కామకొత్తూరు ప్రకాష్ నాయుడు, చలపతి, హేమంత్, పోలయ్య, కమకోతురు గంది తదితరులు పాల్గొని కృష్ణయ్య ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షించారు. అందరూ కలిసి కృష్ణయ్య కుటుంబానికి మద్దతుగా నిలిచారు. కృష్ణయ్య సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన త్వరగా కోలుకుని తిరిగి తన విధులను నిర్వర్తించాలని అందరూ ఆశిస్తున్నట్లు వక్తలు పేర్కొన్నారు.

## శ్రీసిటీలో 'స్మైల్ ఎకో' నూతన పరిశ్రమ ప్రారంభోత్సవం







### - నాడు శ్రీసిటీ ఉద్యోగి, నేడు పారిశ్రామికవేత్త

శ్రీసిటీ,స్వర్ణ సాగరం సెప్టెంబర్ 05, 2025:

వ్యక్తిగత పరిశుభ్రత ఉత్పత్తులు (శానిటరీ న్యాప్‌కిన్స్) తయారు చేసే 'స్మైల్ ఎకో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్' నూతన పరిశ్రమ శుక్రవారం శ్రీసిటీలో ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు, పద్మశ్రీ డాక్టర్ టి.హనుమాన్ చౌదరి ముఖ్యఅతిధిగా పాల్గొని, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున పరుచూరి సమక్షంలో లాంఛనంగా పరిశ్రమను ప్రారంభించారు. ₹20 కోట్ల పెట్టుబడితో స్థాపించబడిన ఈ ప్లాంట్ ఏడాదికి 259.2 మిలియన్ ల శానిటరీ న్యాప్‌కిన్లను తయారు చేస్తుంది. దాదాపు 200 మందికి ఉద్యోగాలు లభిస్తుంది. స్థానిక ఉపాధి మరియు మహిళల ఆరోగ్య అవసరాలకు దోహదపడుతుంది. దీని ఉత్పత్తులు దేశీయ మార్కెట్ తో పాటు విదేశాలకు ఎగుమతులు చేయబడతాయి.స్థానికుడు, నాడు శ్రీసిటీ ఉద్యోగి నేడు పారిశ్రామికవేత్తగా మారిన స్మైల్ ఎకో' ఎండీ మల్లికార్జునను ఈ సందర్భంగా డాక్టర్ సన్నారెడ్డి అభినందించారు. మల్లికార్జున పయనం స్థానిక యువతకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ ప్రాంతం నుంచి ఇంకా పలువురు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ టెలికం సంస్కరణలలో ప్రముఖ పాత్ర వహించిన మహోన్నత వ్యక్తి హనుమాన్ చౌదరి గారిచే ఈ పరిశ్రమ ప్రారంభం కావడం అత్యంత శుభపరిణామం అని వ్యాఖ్యానించారు. ఆయన 94 ఏండ్ల వయస్సులోనూ శ్రమను లెక్కచేయక ఎంతో ఉత్సాహంతో శ్రీసిటీ సందర్శనకు రావడం, పలు కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనువైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థతో 240 పైచిలుకు పరిశ్రమల స్థాపనతో పాటు ఈ ప్రాంత సామజిక, ఆర్థిక ప్రగతికి చొరవ చూపుతున్న శ్రీసిటీ యాజమాన్య కృషిని డాక్టర్ హనుమాన్ చౌదరి ప్రశంసించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీసిటీలోని పలు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

జీలుగుమిల్లి మండల కేంద్రం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది, ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారుఎమ్మెల్యే మొదటగా డా. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారిని సమాజానికి మార్గదర్శకులుగా, భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశకులుగా అభివర్ణించారు.ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేస్తూ ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు, ఉపాధ్యాయులు అందించే నిస్వార్థ సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు,ఆయన మాట్లాడుతూ,విద్య అనేది ఒక దీపంలాంటిది, ఆ దీపాన్ని వెలిగించే వాడు ఉపాధ్యాయుడు,విద్య లేకుండా సమాజం ముందుకు సాగలేదు,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అప్రతిమం" అని అన్నారు,ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు,పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై తన ప్రాధాన్యతను వ్యక్తం చేశారు,కార్యక్రమంలో



ఎం.ఈ.వోలు శ్రీనివాస్, బుచ్చియ్య, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కూటమి నాయకులు గుడెల్లి లక్ష్మణరావు, పద్ధం వెంకటకృష్ణ, జయవరపు శ్రీరామ్ మూర్తి, పిన్నమనేని మధు, కోలా మధు, పిన్నమనేని సతీష్, చామన శేఖర్, కొట్టె శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు,అలాగే స్థానిక ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేదికపై విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఆకట్టుకున్నాయి.

## ఉపాధ్యాయ దినోత్సవం: సమాజ నిర్మాణ శిల్పులకు ఘన సత్కారాలు



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ఉపాధ్యాయులే సమాజ నిర్మాణ శిల్పులు అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు అన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ బోధించడం ద్వారా ఆదర్శవంతమైన, ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులే కారకులని ఆయన కొనియాడారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక శ్రీశుకబ్రహ్మాశ్రమంలోని యోగా శిక్షణా కేంద్రంలో ప్రధాన శిక్షకులు ఆచార్య శ్రీ మార్కండేయ గురూజీని దుశ్శాలువాతో సత్కరించి, ఆశీస్సులు పొందారు.యోగా సాధన ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తూ, వారిలో చైతన్యం నింపుతూ, లాభాపేక్ష లేకుండా ఎంతోమందికి యోగాభ్యాసం నేర్పిస్తున్న ఆచార్య మార్కండేయ గురూజీ మరియు వారి శిక్షక బృందాన్ని అభినందిస్తూ, చిరు సత్కారం చేశారు. స్వాతంత్రోద్యమ సమయంలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ తన బోధనలు, ప్రసంగాల ద్వారా లక్షలాది మంది భారతీయులను విద్యావంతులుగా తీర్చిదిద్దారని, పరిపాలనా రంగంలో ఆంగ్లేయుల ఆధిపత్యాన్ని తగ్గించి, భారతీయ విద్యావంతులు పాలనలో కీలక పాత్ర పోషించేలా చేశారని, స్వాతంత్ర్య సాధనకు ఇది కూడా ఒక ముఖ్యమైన అంశమని సర్వేపల్లి సేవలను స్మరించుకున్నారు.విద్యావంతులైన పౌరులను తయారుచేయడం ద్వారా సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులు దోహదపడతారని, విద్యార్థుల మేధస్సు, వ్యక్తిత్వాన్ని నిర్మించి, మంచి పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని సర్వేపల్లి తన కృషి ద్వారా నిరూపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, ప్రొఫెషనల్ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు గాజుల భగత్, కృష్ణమూర్తి, సంజాకుల వంశీకృష్ణ, భాస్కర్ నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, డా.ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు

## శ్రీసిటీని సందర్శించిన టెలికాం ప్రముఖుడు పద్మశ్రీ హనుమాన్ చౌదరి

శ్రీసిటీ,స్వర్ణ సాగరం సెప్టెంబర్ 05, 2025 :




భారతదేశ టెలికాం విప్లవ ప్రముఖుడు, VSNL మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు, పద్మశ్రీ డాక్టర్ టి.హనుమాన్ చౌదరి శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ఆవిర్భావం, ప్రగతి, ప్రత్యేకతల గురించి వివరించారు. డాక్టర్ చౌదరి సందర్శన తమకు అత్యంత గౌరవప్రదం అని వ్యాఖ్యానించిన డాక్టర్ సన్నారెడ్డి, భారతదేశ టెలికాం విప్లవంలో ఆయన మార్గదర్శక పాత్ర ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. 94 ఏండ్ల వయస్సులోనూ ఎంతో ఉత్సుకత, ఉత్సాహంతో శ్రీసిటీ పర్యటన రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆయన విలువైన సలహాలు, సూచనలు శ్రీసిటీ అభివృద్ధికి, లక్ష్యానికి మరింత ప్రయోజనం చేకూర్చుతుందని చెప్పారు. ప్రపంచశ్రేణి పారిశ్రామిక కేంద్రం ఏర్పాటులో డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి దార్శనికతను డాక్టర్ టిహెచ్ చౌదరి అభినందించారు. శ్రీసిటీ సందర్శన ఒక అద్భుతమైన అనుభూతిగా పేర్కొన్నారు. 31 దేశాలకు చెందిన 240 కి పైగా గ్లోబల్ కంపెనీలు, 65 వేల మందికి ఉపాధి కల్పనతో భారత్ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న శ్రీసిటీ ప్రగతిని ప్రశంసించారు. శ్రీసిటీ పరిశ్రమల సీఈఓల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ చౌదరి, "మేధో సంపత్తి, జగద్గురు భారత్" అనే అంశంపై ప్రసంగం చేశారు. ప్రపంచ నాయకత్వం కోసం భారతదేశ వ్యూహాత్మక చట్రాన్ని ఆయన వివరించారు. భారతదేశాన్ని ప్రపంచ మార్గదర్శిగా మార్చడానికి సాంకేతిక పురోగతిని సాంస్కృతిక సమగ్రతతో సమలేఖనం చేయాల్సిన ఆవశ్యకతను తన ప్రసంగంలో హైలైట్ చేశారు.



# "విజ్ఞాన కుసుమాలు" 'ఉపాధ్యాయులు'

## ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఎంఈఓ వసంతకుమారి

కొడవలూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 5

విజ్ఞాన కుసుమాలు ఉపాధ్యాయులని కొడవలూరు మండల విద్యాశాఖ అధికారిణిజి వసంతకుమారి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్‌జయంతి పురస్కరించుకొనికొడవలూరుఎల్లాయి పాలెం రాజుపాలెం కాంప్లెక్స్ పరిధిలో ప్రతిభాపాటవాలు చూపిన 17 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించా రుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ జ్యోతి హాజరైనారు. ఈ సందర్భంగా ఎంఈఓ తన సందేశంలోవిజ్ఞానాన్ని అందించే మహోత్తర శక్తిఉపాధ్యాయులలో ఉందన్నారు. ఇంజనీర్లను డాక్టర్లను రాజకీయ నేతలనుసమాజానికి పరిచయం చేయగలమాన వతామూర్తులు గురువులను ఆమె పేర్కొన్నారు.రాష్ట్రానికి సీఎం అయిన దేశానికి పీఎం అయినప్పటికీ ఆ గొప్పతనం ఉపాధ్యాయులకే దక్కుతుం దన్నారు.గెజిటెడ్ ఆఫీసర్ పచ్చ సంతకంఉపాధ్యాయుల మేధాశక్తికి నిదర్శనం అన్నారు .సన్మాన గ్రహీతలు ఉపాధ్యాయ సంఘాల నేతలుతమ తమ సందేశాలలో ఉపాధ్యాయుల కృషి సర్వేపల్లిరాధాకృష్ణన్ ఆదర్శాలను గుర్తు చేశారు .ఈసందర్భంగా ఎంఈఓ ఎంపీపీలను ఉపాధ్యాయ ప్రతినిధులు సత్కరించారు కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపా ధ్యాయులు సన్మాన గ్రహీతలుయుటిఎఫ్ బి టి ఏ ఉపా ధ్యాయ సంఘాల ప్రతినిధులు అభిమానులు కుటుంబీకులు పాల్గొన్నారు



# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘన సత్కారాలు

## సమాజానికి దిశానిర్దేశం చేసే గురువులకు ఘన సత్కారం

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అభినందనలు

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

మంచి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయం. వారు సమాజానికి దిక్సూచి వంటివారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని యూటీఎఫ్ శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్ సీ.వెంకటకృష్ణ అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమం నిర్వహించబడింది. మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన విద్యాభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ఉపాధ్యా యులను గుర్తించి, వారి సేవలను కొనియాడారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అహర్నిశలు శ్రమించే ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించారు. విద్యారంగంలో ఉత్తమ సేవలందించినందుకు గాను జయప్రకాష్, ముద్దు కృష్ణ, రవీంద్రా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నటరాజన్, విజయ్ భాస్కర్, పుష్పలత, వాసవీ లత, సుమతి,



మార్టిన్, సంబంధం శెట్టి, లక్ష్మీ ప్రసాద్, విజయరాణి వంటి అనేక మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. వారికి యూటీఎఫ్ పురస్కారాలను అందజేసి, వారిని అభినందించారు. ఉపాధ్యాయులను ప్రోత్సహించడం ద్వారా విద్యారంగంలో మరిన్ని మార్పులు తెచ్చి, విద్యార్థుల భవిష్యత్తును గా తీర్చిదిద్దవచ్చని యూటీఎఫ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, కార్యవర్గ సభ్యురాలు డి.నిర్మల, రామచంద్రయ్య, హేమాంభరధరరావు, సూర్యప్రకాష్, జీ. శ్రీనివాసులు, మధు, మోహన్ బాబు తదితరులు పాల్గొని ఉపాధ్యాయులను అభినంది ంచారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారిని సత్కరించడం ద్వారా విద్యారంగ అభివృద్ధికి మరింత దోహదప డుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు మార్గదర్శకులుగా, ప్రేరణగా నిలిచే ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. వారి సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తామని యూటీఎఫ్ నాయకులు తెలిపారు.

# చిత్తూరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా శేషగిరి రావు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.సెప్టెంబర్ 5

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని గుండ్లకట్టమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణిత ఉపాధ్యాయుడు హె.చ్.వి.శేషగిరి రావు గత 28సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి చేసిన కృషికి గాను ఉత్తమ ఉపాధ్యాయుడు గా ఎంపికై ఈ రోజు చిత్తూరు లో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమం లో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురూజాల జగన్మోహన్,పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమెహన్ ఆధ్వర్యంలో సత్కారం పొందారు.గతంలో మంగళంపల్లి,వెపంజేరి ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా సేవలందించి ఉత్తమ ఫలితాలు సాధించారు.ఈయనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.టి.ఏ.జిల్లా అధ్యక్షులు జయప్రకాష్,జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు అరుణ శివ ప్రసాద్ మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు

# మీలాదున్నబీ న ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ చేత అన్నదానం నిర్వహించిన ఏ 1 క్యాటరింగ్



## 500 మందికి అన్నదానం చేసిన కార్య నిర్వాహకులు ఎస్ మస్తాన్

రేణిగుంట స్వర్ణ సాగరం సెప్టెంబరు 05

మీలాదున్నబీ పర్వ దినాన తిరుపతి ఏ1 క్యాటరింగ్ ప్రోప్రైటర్, తిరుపతి జిల్లా బీజేపీ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు ఎస్ మస్తాన్ తిరుపతి పాత మున్సిపల్ ఆఫీస్ పెద్ద మార్కెట్ కూడలి లో అన్న దానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా రేణిగుంట గౌసీయా ఆశ్రమం పీఠాధిపతి, ఆంధ్ర ప్రదేశ్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరిట ఫాతెహా నిర్వహించారు, ఆ పై కటిక నిరుపేదలకు అన్న ప్రసాదాన్ని వితరణ చేసి ఆ సర్వేశ్వరుడైన అల్లాహ్ రబ్బుల్ ఇజ్జత్ కృప కి పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో

# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## మండల కమిటీ సభ్యులు మారుబోయిన రాజా

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 5



ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.రైతుల కు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మారుబోయిన రాజా పేర్కొన్నారు తోటపల్లిగూడూరు మండలంలో ఎడ గారు వరి కోతలు ప్రారంభమైనట్లు వివరించారు ముఖ్యంగా కేఎన్ఎం 16 38 అనే వరి రకాన్ని రైతులు సాగు చేశారు. ఎంతో కష్టపడి యూరియా కొరతను ఎదుర్కొని ఎడ గారు సాగు చేసి పంట చేతికి వచ్చేసరికి ప్రభుత్వం ప్రకటించవలసిన మద్దతు ధర పుట్టికి 19, 720 గా ఉంటే మిల్లర్లు, వ్యాపారస్తులు, డల్లార్లు కలిసి 4వేల రూపాయలు తగ్గించి 16000 కి కొనుగోలు చేస్తున్నారు, అదనంగా నెమ్ము (తడి)పేరుతో 50 కేజీలు తీసుకుంటున్నారు, దీనిపై అనేకసార్లు జిల్లా అధికారులను ఎమ్మెల్యేలను కలిసి మద్దతు ధర ఇచ్చేటట్టు చర్యలు తీసుకోవాల్సిందిగా అన్ని రైతు సంఘాలు ఆధ్వర్యంలో అర్జీలు ఇవ్వడం జరిగింది . ఈరోజుకి అధికారుల నుండి కానీ ప్రజా ప్రతినిధులు నుండి కానీ స్పందన లేదు అందువల్ల ఈ నెల 9వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు గాంధీ బొమ్మ వద్ద నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన అనంతరం కలెక్టర్ ఆఫీస్ ముందు జరుగు నిరసన కార్యక్రమానికి తోటపల్లి గూడూరు మండలంలోని రైతులందరూ మద్దతు ధర సాధించుకునేందుకు వచ్చి జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# గండవరం గణిత ఉపాధ్యాయునికి సన్మానం



కొడవలూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 5

మండలంలోని గండవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఎం పవన్ కుమార్ఉత్తమ సేవలు పురస్కరించుకొని శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగాకొడవలూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఎంపీపీ జ్యోతి ఉపాధ్యాయ బృందం కుటుంబీకులు సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు తమసందేశాలలో గణిత ఉపాధ్యాయునిగా పవన్ కుమార్ సేవలను స్ఫూర్తిని కొనియాడారుఈ సందర్భంగా సన్మాన గ్రహీత పవన్ కుమార్ మాట్లాడుతూఉపాధ్యాయ వృత్తిలో తనకు సహకరించినఅందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు



# భార్యా అనూష జ్ఞాపకంగా నిరుపేద కుటుంబానికి సహాయం..



స్వర్ణ సాగరం డోర్నకల్ సెప్టెంబర్ 05

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన,మంద ప్రకాష్, అనూష ప్రేమకు ప్రతిరూపంగా ఉంటే దంపతులను భగవంతుడు ఆరు సంవత్సరాల క్రితం దూరం చేశాడు భార్య మంద అనూష,డెంగ్యూ జ్వరంతో మరణించడంతో,భర్త మంద ప్రకాష్,భార్య మంద,అనూష జయంతి సందర్భంగా, డోర్నకల్ పట్టణంలో ఉన్న నిరుపేద వృద్ధ మహిళా షేక్ అఫ్జల్ బీ, బియ్యం, కూరగాయలు పండ్లు నిత్యావసర సరుకులు తన కుమారుడు మంద సాయి మోహన్ తో కలిసి అందచేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా మంద ప్రకాష్ మాట్లాడుతూ.. నా సతీమణి మంద అనూష, భగవంతుడు నా నుండి దూరం చేసిన.. అనూష జ్ఞాపకాలు ఎవరు దూరం చేయలేరని చెప్పారు... నా భార్య అనూష ఆరో జయంతి సందర్భంగా నిరుపేద వృద్ధ మహిళా అయిన అఫ్జల్ బి,కి బియ్యం, కూరగాయలు పండ్లు నిత్యావసర సరుకులు అందజేశానని... ముందు భవిష్యత్తులో కూడా నా సతీమణి మందు అనూష జయంతి సందర్భంగా నిరుపేదలకు సహాయం అందజేస్తానని చెప్పారు..దేశబోయిన శ్రీనువాస్ యాదవ్, వెంకటేష్ యాదవ్, సాయి, బిన్నీ, నరేందర్,దాసరి శీను ప్రవీణ్ తదితరులు ఉన్నారు

# కుటుంబ సభ్యులతో కలిసి అరగొండ వీరాంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్న హైకోర్టు జడ్జి



తవణంపల్లి, సెప్టెంబర్ 5 (స్వర్ణసాగరం)

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలోని తవణంపల్లి మండలం అరగొండలో ప్రసిద్ధి చెందిన శ్రీ వీరాంజనేయస్వామి (అర్ధగిరి) ఆలయాన్ని హైకోర్టు జడ్జి జస్టిస్ సుబ్బారెడ్డి కుటుంబ సమేతంగా ఈరోజు సాయంత్రం సందర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికి స్వామి వారి దర్శనం కల్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన నేత ఆధ్వర్యంలో గురుపూజోత్సవం



వెంకటాచలం స్వర్ణ సాగరం సెప్టెంబర్ 5

మండలంలోని సర్వేపల్లి లో జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ గురుపూజోత్సవం పురస్కరించుకొని ఆయన చిత్రపటానికిపాలాభిషేకం జరిపారుఈ సందర్భంగా మాట్లాడుతూ గురువులు సన్మార్గాన్ని చూపించి సమాజానికి ఆదర్శప్రాయులుగా నిలిచిపోతారన్నారు.రాధాకృష్ణన్ ఉపాధ్యాయునిగా మొదట ఉపరాష్ట్రపతిగా ఆ తర్వాత రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన మహోన్నత వ్యక్తిగా పేర్కొన్నారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ పూర్వీకులు సర్వేపల్లి గ్రామంలో ఉండడం ఈ నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీహరి పి సుబ్రహ్మణ్యం సిహెచ్ చెంచయ్య స్థానిక మహిళలు పాల్గొన్నారు

# చేతిబోరు మరమ్మత్తులు



స్వర్ణసాగరం-ఏర్పేడు :-.

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామంలో కైనగడ్డ నందు త్రాగునీటి చేతిబోరు నందు నీళ్లు రావటం లేదని కైనగడ్డవాసులు సర్పంచ్‌కు తెలియచేసారు.అంతట సర్పంచ్ మోహనప్రియ మెకానిక్‌ను పిలిపించి పరిశీలించగా పైపులు పూర్తిగా త్రుప్పు పట్టాయని తెలుసుకొని కొత్త పైపులు పుట్‌బాల్ తెప్పించి మరమ్మత్తులు చేయించారు.అంతట కైనగడ్డవాసులు విషయం తెలిపిన వెంటనే స్పందించి కొత్త సామగ్రి తెప్పించి మరమ్మత్తులు చేయించినందుకు సర్పంచ్‌ని అభినందించారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు శిక్షణ



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. టైలరింగ్ మరియు ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఈరోజు స్థానిక సంస్థ కార్యాలయంలో సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. టీచర్స్ డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలని, స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్వతంత్రులు కావాలని అన్నారు. శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎం జీ బాలాజీ, సంస్థ సభ్యులు అనిల్ కుమార్, కోలా సంగీతారావు, విజయలక్ష్మి, వరలక్ష్మి, ప్రసాద్, మునిరత్నం నాయుడు, చెంచయ్య, రమణరెడ్డి, వంశి యాదవ్, హమీద్, జానకి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులు



స్వర్ణ సాగరం ప్రతినిధి దక్కిలి

తిరుపతిజిల్లాడక్కిలిమండలం నుండి13మందిఉత్తమ ఉపాధ్యాయులుగామండల స్థాయిలోఎంపికరావడంజరిగింది.వారినిశాలువాపూలమాలతోసన్మానించివారికిప్రశం సాపత్రంఅందజేయడంజరిగింది.ఈసందర్భంగాముఖ్యఅతిథిగా దక్కిలి మండల తాసిల్దార్ మోపురు శ్రీనివాసులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడంజరిగింది.కార్యక్రమంలోమండలవిద్యాశాఖవెంకటేశ్వర్లు,ఎంపీపీగోనురాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# జిల్లాఉత్తమఉపాధ్యాయురాలుగా నామతోట రత్నప్రభ



స్వర్ణ సాగరం ప్రతినిధి దక్కిలి

తిరుపతి జిల్లా దక్కిలి గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్రప్రభుత్వంప్రతిసంవత్సరం మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయడంజరుగుతుంది. అందులోభాగంగాతిరుపతిజిల్లాలో వివిధ మండలాల నుండి 68 మంది ఉపాధ్యాయులను జిల్లాఉత్తమఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగింది. దక్కిలిమండలం,కందులవారిపల్లి గిరిజన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నామతోట రత్నప్రభ ఒకరు మాత్రమే మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు గా, ఎంపిక అయ్యారు. ఎంపిక అయిన ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ వెంకటేష్, జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ మరియు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు సమక్షంలో సన్మానం, ప్రశంసా పత్రం,షీల్డ్ బహుకరించారు.యీ సందర్భంగా దక్కిలి మండలం మాజీ జెట్ పి టి సి సభ్యులు, మాధవాయపాలం సింగిల్ విండో అధ్యక్షులు ఏలేశ్వం. రామచంద్రయ్య నాయుడు మాట్లాడుతూ మామండలం లో ఉపాధ్యాయురాలుకు జిల్లాలో ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషకారంగా వుంది, రత్నప్రభ మేడం ఇంకా ఎన్నో అవార్డులు అందుకోవాలని కోరుకుంటున్నాను.

# పూర్వ విద్యార్థుల చే ఘన సన్మానం



స్వర్ణ సాగర్ ప్రతినిధి దక్కిలి

తిరుపతి జిల్లా దక్కిలి మండలం లోనిఅల్తూరుపాడు నివాసి అయినపల్లి కోటేశ్వరరావు హెడ్మాస్టర్ zphs కొండగుంట పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఆయనను గూడూరులో కలిసి ఘనంగా సన్మానించడం జరిగిందిఈ సన్మాన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి సుజుకి షోరూమ్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతిష్టాత్మకమైన సుజుకి షోరూం యాజమాన్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులకు ఘనమైన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సత్కరించి, వారి సేవలను కొనియాడారు. విద్యారంగంలో అసమానమైన దీక్షతో, నిబద్ధతతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువులకు ఈ సన్మానం ఒక చిన్న గుర్తు. ఈ సందర్భంగా దశాబ్దాలుగా విద్యారంగానికి అవిరళ సేవలందిస్తున్న చంద్రశేఖర్, గుడ్ల శ్రీనివాసులు, యానాది సుబ్రహ్మణ్యం వంటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. వారికి షాలు, ప్రశంసాపత్రం, స్మారక చిహ్నాలను అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో సుజుకి షోరూం యాజమాన్యంతో పాటు పాడేటి రవి, జనమాల గురవయ్య, రొడ్డ గోపి, పాడేటి శివ, శ్రీ ధనంజయలు, కళ్యాణ్ తదితరులు పాల్గొని ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమని, వారి సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. భవిష్య త్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తామని సుజుకి షోరూం యాజమాన్యం ప్రకటించింది.



# శ్రీకాళహస్తి వినాయక చవితి నిమజ్జనం

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల సందర్భంగా, కుమారస్వామి తిప్ప వద్ద విజయ గణపతి నిమజ్జన కార్యక్రమం వంకాయల సిద్దులయ్య, గంగులపూడి హరి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. మేళతాళాలతో, భక్తి శ్రద్ధలతో, ఊరేగింపు నిర్వహించి, విఘ్నేశ్వరుడిని వేడుకగా నిమజ్జనం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని, స్వామివారికి వేడుకగా వీడ్కోలు పలికారు. వివిధ రకాల పూలతో అలంకరించిన వినాయకుడిని ఊరేగింపుగా తీసుకువెళ్ళి, నిమజ్జనం చేశారు. భక్తులు భక్తి పారవశ్యంతో స్వామి వారి నామస్మరణ చేస్తూ, హరినామ సంకీర్తనలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు.శ్రీకాళహస్తిలోని విజ్ఞానగిరిపై కూడా విజయ గణపతి నిమజ్జన కార్యక్రమం సిద్దులయ్య, హరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిద్దులయ్య మాట్లాడుతూ, తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించామని, విశేష పూజలు, హెూమాలు, అభిషేకాలు నిర్వహించామని, చివరగా పూర్ణాహుతితో హెూమం ముగిసిందని తెలిపారు. ఈ ఉత్సవాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారని, అందరికీ స్వామివారి అనుగ్రహం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంగినేని చెంచయ్య నాయుడు, డి.ఎస్.పి. రామచంద్రయ్య, నాగమల్లి దుర్గాప్రసాద్, కాసారం రమేష్, ముని రాజా యాదవ్, భాస్కర్, మనీ, సుమతి, ఖాదర్ తదితరులు పాల్గొని ఉత్సవాలను సక్సెస్ చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్నదాన వసతి కల్పనలు చేశారు. స్వచ్ఛంద సేవకులు కూడా భక్తులకు సహాయం అందించారు. పోలీసు వారు భద్రతా ఏర్పాట్లు చేశారు.



# నిస్పృహలో ఉన్న కుటుంబానికి అండగా చిర్రి బాలరాజు



రాజవరం స్వర్ణ సాగరం

కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామంలో సత్యనారాయణ నివాసం అగ్నిప్రమాదానికి గురై, ఇంటి సామానులు పూర్తిగా దగ్ధమైన విషయం తెలుసుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,గురువారం వారి నివాసానికి చేరుకొని కుటుంబాన్ని పరామర్శించారు, ఈ కష్ట సమయంలో ఎమ్మెల్యే , అలాగే కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు, బాధిత కుటుంబానికి గృహోపకరణాలను అందజేశారు,అదేవిధంగా, గంగవరం గ్రామానికి చెందిన జనసైనికుడు చిన్నంశెట్టి రాంబాబు అనారోగ్యానికి గురైన కారణంగా ఎమ్మెల్యే ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు,రాంబాబుకు డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి ఉండడంతో, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జనసేన నాయకుడు వాడపల్లి రమేష్ 50 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు, గంగవరం గ్రామంలో తాగునీటి కారణంగా కిడ్నీ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులతో చర్చించారుతరువాత, కొయ్యలగూడెం మండల కేంద్రంలో ఎన్ఈసీసీ (నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ) ఆధ్వర్యంలో 50 వేల రూపాయల ఆర్థిక భరోసా కల్పిస్తూ, ప్రభుత్వం నుంచి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్ట్ ను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు,ఈ కార్యక్రమాలలో జనసేన మండల అధ్యక్షుడు తోట రవి, మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, టిడిపి మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, నాయకులు దుగ్గిన శ్రీనివాస్, కుమార్ నాయుడు, కూటమి నాయకులు ఆదూరి సత్యనారాయణ, అనంతల నరేష్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# చిర్రి బాలరాజు ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి



బర్రింకలపాడు స్వర్ణసాగరం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేస్తూ, గిరిజన సమాజ అభ్యున్నతి కోసం కమిషన్ చేపడుతున్న కార్యక్రమా లను అభినందించారు. పోలవరం నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల అభివృద్ధి, విద్య, వైద్య సదుపాయాలు, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చిం చారు,ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, తాను కూడా ప్రజా ప్రతినిధిగా గిరిజనుల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా తాటి లక్ష్మి ఎమ్మెల్యే సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

# దీన్ ఏ మీలాద్ తహరీక్ అన్న దానంలో పాల్గొన్న ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ

## ఖాదరీ పీఠాధిపతి సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరీ ఆధ్వర్యంలో నిర్వహణ

రేణిగుంట స్వర్ణ సాగరం సెప్టెంబరు 05



తిరుపతి ఖాదరీ పీఠం వంశపార్యంపరయ పీఠాధిపతి హజరత్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరీ సమక్షంలో తిరుపతి కృష్ణాపురం థానే కూడలి లో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జన్మ దినాన పురస్కరించుకొని నిర్వహించే మీలాదున్నబీ పర్వ దినాన్ని సంబరాలని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా తిరుపతి ఖాదరి పీఠాధిపతి సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరీ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరిట ఫాతెహా నిర్వహించారు, తదుపరి రేణిగుంట గౌసియా ఆశ్రమం పీఠాధిపతి, ఆంధ్రప్రదేశ్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ అనంత కరుణామయుడు అల్లాహ్ సుబహాన వతాల పేరిట దువా నిర్వహించారు. ఆ పై అన్న ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేసి ఆ అల్లాహ్ రబ్బుల్ ఇజ్జత్ కృప కి పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో సుమారు 500మంది కి అన్న ప్రసాదాన్ని వితరించినట్టు పీఠాధిపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పట్టణ ప్రముఖులు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# నేడేగురుపూజోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం

ఇందుకూరుపేట స్వర్ణసాగరం సెప్టెంబర్ 5

మండల పరిషత్ సిడిపిఓ కార్యాలయంపై భాగంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ కార్యాలయం నిర్వాహకులు తెలిపారుసోమరాజు పల్లి ఎంపీపీ ఎస్ ఉపాధ్యాయులు ఆర్ మల్లికార్జున ఆదెమ్మ సత్రం ఎంపీపీ స్కూల్ కు చెందిన ఎన్ మంజులమ్మకొత్తూరు కు చెందిన వి సుచరిత దేవీ స్ పేటకు చెందిన ఈ రాజేశ్వరి మైపాడు కు చెందిన వి అనిత నరసాపురం కు చెందిన కే పరమేశ్వరమ్మ కొల్లిమిట్టపాలెం కు చెందినఎస్ కృష్ణమోహన్ కొత్తూరుకు చెందినటి శారదముసలారెడ్డి పాలెం కు చెందిన బి నారాయణ జడ్పీ హైస్కూల్ కృష్ణాపురానికి చెందిన బి శశికళ కుడితి పాలెం జడ్పీ హైస్కూల్ కు చెందిన ఎన్ శ్రీనివాసులువీరితోపాటు ఎన్ కె ఆర్ హై స్కూల్ కు చెందిన కే డోనమిక్ రెడ్డి ఎంవీఆర్ జడ్పీ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్ స్టేట్ అవార్డు పొందిన వారిలో ఉన్నారు

# స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం

శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈరోజు నవరాత్రి బ్రహ్మోత్సవాలు చివరి రోజున సాయంత్రం ధ్వజావరోహణము, మరియు శ్రీ స్వామివారి మూలవిరాట్ కు వడాయత్తు ఉత్సవము వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్ గారు, ఆలయ అధికారులు, అర్చకులు వేద పండితులు, ఉభయదారులు తదితరులు పాల్గొన్నారు.

# డిక్టేటర్ రాజకీయాలు అగ్రవర్ణాల నేతలకు తగదు

## ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు పోలయ్య.

పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 5.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంటూ గొప్పలు చెప్పుకొని మెప్పులు పొందే ప్రయత్నం చేస్తున్న పార్టీ సీనియర్ అగ్రవర్ణ నాయకులకు డిక్టేటర్ రాజకీయాలు చేయడం తగదని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు పునబాక పోలయ్య అన్నారు. శుక్రవారం కొత్తూరు గ్రామంలో ఉన్న పార్టీ కార్యాలయం వద్ద స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. పార్టీ అభివృద్ధి కోసం మండలంలోని ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు శక్తి వంచన లేకుండా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, అనేక పర్యాయాలు జైల్లోకి వెళ్లి అగ్రవర్ణాల కంటే ఎక్కువగా నాలుగు దశాబ్దాలుగా కష్టపడి పని చేస్తున్నట్లు వెల్లడించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పెట్టిన భిక్షతో సూళ్లూరుపేట నియోజకవర్గం దళితులకు కేటాయించడం వల్ల ఇక్కడ కొందరు టిడిపి సీనియర్ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఈ క్రమంలోనే తొలిసారిగా అవకాశం దక్కించుకున్న మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ విజయశ్రీపైన, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పైన ఫిర్యాదు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్న అనేకమంది దళితులు పార్టీ కోసం చెమటోడ్చి పని చేస్తుంటే చిన్న చిన్న పనులు దళితులకు చేత చేయించడం అగ్రవర్ణ నేతలు ఎందుకు ఓర్వలేక పోతున్నారో అర్థం కావడం లేదన్నారు. పార్టీ సీనియర్లు అని చెప్పుకునే మీరే దళితులపైన, పార్టీ నాయకుల పైన అధిష్టానానికి ఫిర్యాదు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో పెళ్ళకూరు ఎంపీటీసీగా పోటీ చేసేందుకు ఒక్కరు కూడా ముందుకు రాని పక్షంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన సంచి కృష్ణయ్య పోటీలో నిలబడ్డప్పుడు అగ్రవర్ణాల సీనియర్ లందరూ ఏమయ్యారని ప్రశ్నించారు. ఎస్సీలకు, ఎస్సీలకు చిన్నపాటి పదవులు ఇస్తే ఎందుకు ఓర్వలేక పోతున్నారని ఇలాంటి ధోరణి వల్ల పార్టీకి చెడ్డపేరు వస్తుందని హితబోధ చేశారు. కొందరు సీనియర్లంతా వెళ్లి ఇంచార్జ్ మంత్రిని కలిసి మండల స్థాయి అధికారులు సక్రమంగా పనిచేయడం లేదని ఫిర్యాదు చేయడం అంటే స్థానిక శాసన సభ్యురాలుపై ఫిర్యాదు చేసినట్లే కదా అని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత నాయకులు అన్నా, దళిత శాసనసభ్యులు అన్నా 6 మంది అగ్రవర్ణాల నేతలకు ఎందుకు గిట్టదో బహిరంగంగా చెప్పాలన్నారు. అధికారులపై ఫిర్యాదు చేస్తున్నారు అంటే అది స్థానిక శాసన సభ్యురాలు పైన, నియోజకవర్గ ఇన్చార్జి పైన ఫిర్యాదు చేస్తున్నట్లే అర్థం అని పేర్కొన్నారు. అయితే అధిష్టానానికి మీరు ఫిర్యాదు చేస్తే నియోజకవర్గం ఇంచార్జ్ భయపడతారనుకోవడం కేవలం మీ భ్రమేనని అన్నారు. మాజీ ఎంపీ నెలవల భయపడే రకం కాదన్న విషయం సీనియర్ లందరూ బాగా గుర్తించుకోవాలని స్పష్టం చేశారు. ఇలా లేనిపోని ఫిర్యాదులు చేయడం మానుకోకపోతే మీ బండారమంతా ప్రతిరోజు అధిష్టానానికి కచ్చితంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. పార్టీ సీనియర్లు అని చెప్పుకుంటూ పార్టీని దెబ్బతీసేలా వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. వికృతి ధోరణి మానుకుని సక్యెత్తుతో వ్యవహరించాలని హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ కలిసిమెలిసి సమిష్టిగా పనిచేసేందుకు సహకరించాలని కోరారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పార్టీ పటిష్టంగా ఉన్నప్పుడే నాయకులు కార్యకర్తలు అన్ని విధాలుగా అభివృద్ధి సాధించగలరనే విషయాన్ని సీనియర్లు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంత వేలూరు రమణయ్య, నాయకులు పరుశురాం, రమణయ్య, రవి, చంద్ర, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# కోటలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



కోట స్వర్ణసాగరం సెప్టెంబర్ 5

కోట మండలం కోటలోని మండల కాంప్లెక్స్ వద్ద ఉన్న సమావేశం మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఎంఈఓ దారా మస్తానయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కోట మండల ఎంపీడీఓ దిలీప్ కుమార్,తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ లు కోట మండలం పరిధిలో పలు పాఠశాలలు పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నిర్వహించిన ఆటలు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ దారా మస్తానయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని,ఉన్నత విలువలతో కూడిన,పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఆదర్శప్రాయుడు,భారత మాజీ రాష్ట్రపతి,గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ లు దారా సురేష్,శంశుద్ధిన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి రూ 109507 చెక్కు అందించిన టిడిపి నేతలు



నెల్లూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 5

తోటపల్లి గూడూరు మండలం వెంకన పాలెం కు చెందిన పామంజినరసింహ కు సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కార్యాలయంలో టిడిపి నేతలఆధ్వర్యంలో చెక్కును పంపిణీ చేశారు.ఈ పంపిణీ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్రమండల పార్టీ అధ్యక్షులు కొణతం రఘుబాబు ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర విజయ డైరీ డైరెక్టర్ కోడూరు శ్రీనివాసుల రెడ్డి వెంకనపాలెం మత్స్యకార నేత పామంజిరామకృష్ణ తదితరనేతలున్నారు

# గణనాధుని సేవలో ప్రముఖులు











కాణిపాకం, సెప్టెంబర్ 5 : స్వర్ణ సాగరం

గణనాధుని సేవలో ప్రముఖులు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు ,కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈ . ఎస్. ఇంద్రేష్,శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌతు శిరీష ,తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఐ.ఏ.ఎస్ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీన్ మరియు బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ ,వీరు వేరువేరుగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, కానిపాకం ఎస్.ఐ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు భావి భారత నిర్మాతలు.



వరదయ్య పాలెం స్వర్ణ సాగరం సెప్టెంబర్ 05

వరదయ్యపాలెం మండలం జడ్పీ ఉన్నత పాఠశాల కారిపాకం నందు గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావి భారత నిర్మాతలని, సమాజ నిర్దేశకులని తెలిపారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను ఆదర్శవంతంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. గురుపూజోత్సవం సందర్భంగా విద్యార్థులందరూ తమ ఉపాధ్యాయులందరినీ శాలువా, పూల మాల మరియు చిరు కానుకతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి,ఉన్నత విలువలతో, ఉత్తం పౌరులుగా తయారవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుష్యంత్ రెడ్డి,వెంకట రమణ, వెంకటేశ్వర్లు,ఏడుకొండలయ్య ,మునెమ్మ ,మీరయ్య,కుమార్ మనోహర్, పూడి.శ్రీనివాస్ యాదవ్ , విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గురువులసేవలు వేల కట్టలేనివి

### జనమేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్




మిర్యాలగూడ.స్వర్ణ సాగరం.సెప్టెంబర్05:

గురువులను పూజించడం అంటే సమాజాన్ని గౌరవించడమే ఉపాధ్యాయులు సామాజిక నిర్మాతలని, సర్వేపల్లి రాధాకృష్ణ ఒక ఉపాధ్యాయుడనే కాకుండా దేశానికి రాష్ట్రపతి అయి ఉపాధ్యాయులకు మార్గదర్శకుడుగా నిలిచాడని అదే విధంగా గురువుల సేవలు వెలకట్టలేనియని.జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అన్నారు.శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనయేత్రీ ఫౌండేషన్ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలు నాయక్, నాగార్జున విద్యాసంస్థల అధినేత అనుముల మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ మాట్లాడుతూ.జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు మరియు మిత్రుల సహకారంతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలునాయక్ మాట్లాడుతూ జనయేత్రి ఫౌండేషన్ ని స్థాపించి తెలంగాణలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు.అనుముల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తల్లి తండ్రి తర్వాత గురువే మార్గదర్శకుడని ప్రతి వ్యక్తి ఉన్నత చదువులు చదివి గొప్ప పదవులు పొందినప్పుడు ముందుగా సంతోషించేది ఉపాధ్యాయుడే నని ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డాక్టర్ మునీర్.గొప్ప సామాజికవేత్తని కొనియాడారు.తదనంతరం వందమంది ఉపాధ్యాయులను శాలువా మెమొంటోలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కళాశాలల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా వసంతోత్సవం పుష్కరి నందు త్రిశూల స్నానం

### కార్యక్రమంలో ఆలయ ఈవో పెంచల కిషోర్





కాణిపాకం, సెప్టెంబర్ 5 : స్వర్ణ సాగరం

వైభవంగా వసంతోత్సవం పుష్కరి నందు త్రిశూల స్నానం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం 10వ రోజు ఉదయం యాగశాల నందు పూర్ణాహుతి, వసంతోత్సవం, పుష్కరి నందు త్రిశూల స్నానం, అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, కాణిపాకం ఎస్.ఐ నరసింహులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, అర్చకులు, వేద పండితులు, మరియు ఉభయదారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ కు ఘన నివాళ్ళు అర్పించిన జూలియన్ రాజు

రేణిగుంట స్వర్ణ సాగరం సెప్టెంబరు 05



రేణిగుంట ఆషా స్వచ్ఛంద సంస్థ కార్యాలయం లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు పూలమాల ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ ముందుగా విద్యను బోధించి జ్ఞానాన్ని పెంపొందించే గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావిస్తూ ఎందరుకు విద్యాబోధన చేస్తున్న గురువులను గౌరవించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. తన దగ్గర చదువుకున్న విద్యార్థి ఉన్నత స్థాయిలో ఉంటే తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా ఉపాధ్యాయులు ఆనందపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆషా స్వచ్ఛంద సంస్థ ముఖ్య సలహాదారులు అమ్ములు రాజు, ధనంజయ నాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అధ్యాపక బృందానికి ఘన సన్మానం




మిర్యాలగూడ.సెప్టెంబర్05:

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన అధ్యాపక బృందానికి బిసి కుల సంఘాల నాయకులతో పాటుగా వివిధ కుల, ఉద్యోగ సంఘాల నాయకులతో వారికి ఘనంగా శాలువాలతో సన్మానించి పూలమాలలతో సత్కారం చేయడం జరిగింది.అనంతరం బహుజన్ మూర్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీషాల శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రుల తర్వాత అధ్యాపక బృందానికి ప్రత్యేక స్థానం ఉన్నదని వ్యాఖ్యానించడం జరిగింది. అలాగే సామాజికవేత్త డాక్టర్ రాజు,బీసీ జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్,కో-కన్వీనర్లు చేగొండి మురళి యాదవ్,దాసరాజ్ జయరాజు,బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్ మహిళా ఉపాధ్యాయురాలు అరుణ,మంగమ్మ,అధ్యాపకులు సైదులు,ఉపాధ్యాయులు చంద్రయ్య, చందు,అంజయ్య లకు శాలువాలు,పూలమాలలతో సన్మానం చేశారు, ఈ సంధర్భంగా, మాట్లాడుతూ సన్మాన గ్రహీతలు కేవలం విద్యార్దులను తీర్చిదిద్దడమే కాకుండా నేటి సమాజంలో సామాజిక చైతన్యానికి ఉపయోగపడే విధంగా అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టి విద్యార్థులను అత్యుత్తమ స్థాయిలో తీర్చిదిద్దారని అన్నారు.ఈ కార్యక్రమంలో,చేగొండి మురళి యాదవ్,మహేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలికల వసతి గృహ సముదాయం లో రోడ్డు నిర్మాణం



స్వర్ణ సాగరం (నాయుడుపేట) సెప్టెంబర్ 05.

నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం సముదాయంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆదివారం నాగ సొంత నిధులతో సుమారు 100 మీటర్ల గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేశారు. వర్షాకాలంలో వసతి గృహ సముదాయం నీటితో నిండిపోయి విద్యార్థులు నడవలేని పరిస్థితుల్లో అధ్వానంగా ఉండేది. బాలికల వసతి గృహంలో రోడ్డు నిర్మించాలని నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఏ నాగురయ్య దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఆయన తన సొంత నిధులతో రోడ్డు నిర్మించారు. ఈరోడ్డు ను శుక్రవారం రోటరీ క్లబ్ గవర్నర్ రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాటరీ క్లబ్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలికల వసతి గృహ సముదాయంలో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఏ నాగూరయ్య,సెక్రటరీ బి సుబ్రహ్మణ్యం,చంద్రశేఖర్,జె రాజగోపాల్, నాగలాపురం రామ్మోహన్,కృష్ణారావు, సోమశేఖర్,రామచంద్రారెడ్డి, హరిబాబు,శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం,సుజిత్,ప్రసాద్, శంకర్ లాల్ పలువురు ఉపాధ్యాయులు,హాస్టల్ విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేహ,గిరీష్ కుమార్ వివాహ మహోత్సవానికి మంత్రి సత్య కుమార్ కు ఆహ్వానం పలికిన నాయుడుపేట బిజెపి నాయకులు



స్వర్ణ సాగరం(నాయుడుపేట) సెప్టెంబర్ 05.

తిరుపతి నగరంలోని శ్రీ కన్వెన్షన్ లో అక్టోబర్ 1వ తేదీన జరగనున్న తన కుమార్తె నేహ,గిరీష్ కుమార్ ల వివాహ మహోత్సవానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ కు నాయుడుపేట పట్టణానికి చెందిన బిజెపి నేత దువ్వూరు మధుసూదన్ రెడ్డి శుభలేఖ అందజేశారు.గుంటూరులో శుక్రవారం జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ ను దువ్వూరు మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తన కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ మంత్రి సత్య కుమార్ కు శుభలేఖ అందజేశారు.వారి వెంట బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి బొల్లకాయల విజయభాస్కర్,బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి ఆశా చెంచు కృష్ణయ్య ఉన్నారు.

## ఎమ్మెల్యే డా.నెలవల విజయ శ్రీ ని సన్మానించిన కాపులూరు చక్రపాణి



స్వర్ణ సాగరం(నాయుడుపేట)సెప్టెంబర్ 05.

సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ ని టిడిపి నేత కాపులూరు చక్రపాణి ఘనంగా సన్మానించారు.శుక్రవారం ఓజిలి మండలం కురుగొండ సహకార సంఘం అధ్యక్షులుగా డాక్టర్ దారా అంకయ్య ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి టిడిపి నేత కాపులూరు చక్రపాణి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు.అలాగే కురుగొండ సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ దారా అంకయ్యకు శాలువా కప్పి,పుష్పగుచ్చం అందజేసి,సన్మానించి, శు

# వైసీపీ ఆధ్వర్యంలో యూరియా కొరతపై నిరసన ర్యాలీ ని విజయవంతం చేయాలి.!!

రైతుల పక్షపాతి వైయస్సార్.!

ఉచిత విద్యుత్ పై తొలి సంతకం చేసిన ఘనత వైఎస్ఆర్ దే!!!

వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు,,,!

యూరియా కొరతతో విలవిలాడుతున్న రైతులు.!

ఆర్ బి కె లు,మార్క్ఫెడ్ ల ద్వారా సబ్సిడీ ఎరువులు,విత్తనాలు పంపిణీ చేసిన జగన్...!

రైతులకు అవసరమైన యూరియా ను వెంటనే సరఫరా చేయాలి..!



స్వర్ణ సాగరం (నాయుడుపేట) సెప్టెంబర్05

యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులకు అవసరమైన యూరియా ను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సారధ్యంలో ఈనెల 9వ తేదీన సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి,నాయుడుపేట మండల వైసీపీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక లు అన్నారు.శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కిలివేట్ సంజీవయ్య క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న పట్టణ వైసిపి అధ్యక్షులు కలికి మాధవరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి రైతులకు ఉచిత కరెంటు పథకంపై తొలి సంతకం చేసి రైతుల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు.రాష్ట్రంలో యూరియా బ్లాక్ మార్కెట్కు తరలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయం దండగ అని ప్రకటించిన చంద్రబాబు అందుకు తగ్గట్టుగా యూరియా కృత్రిమ కొరత సృష్టించి, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పోరాట ఫలితంగా పత్తి,మామిడి రైతులకు గిట్టుబాటు ధర లభించడంతోపాటు ఫీజు రీయింబర్స్మెంట్ అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు.అలాగే యూరియా కొరతపై వైసిపి నిరసన కార్యక్రమం చేపడుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ ప్రభుత్వ పాలనలో 75 కిలోల ధాన్యం బస్తా రూ 2250 నుండి రూ 2300 వరకు కొనుగోలు చేశారని గుర్తు చేశారు.ప్రస్తుతం రైతుల పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక కేవలం 1300 రూపాయలకే విక్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్న రైతులకు యూరియా కొరత మూలిగే నక్క పై తాటికాయబడ్డ సందర్భంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.తమ ప్రభుత్వ పాలనలో ఆర్బీకేలు, మార్క్ ఫెడ్ ల ద్వారా రైతులకు సబ్సిడీ ఎరువులు,విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందజేసి రైతులను అన్ని విధాల ఆదుకున్నామని తెలియజేశారు. రైతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తామన్న కూటమి ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలు,ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందించకపోగా కృత్రిమ యూరియా కొరత సృష్టించి రైతుల వెన్నెముక విరుస్తుందని విమర్శించారు.వైసిపి ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం అనంతరం రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయాలని కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలియజేశారు. నాయు డుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక మాట్లాడుతూ వైసిపి ఆధ్వర్యంలో జరుగునున్న యూరియా కొరతపై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్లు దారా రవి,కావేరి పాకం అశోక్ కుమార్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షబ్బీర్,వైసీపీ క్రిస్టియన్ మైనారిటీ జిల్లా కార్యదర్శి భావన్ అనుదీప్,వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పేర్నాటి రాహుల్,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గం ధవల్లి సిద్దయ్య,వైసిపి నాయకులు ఎం.ముత్యాల రెడ్డి, సుబ్బారెడ్డి,నిడిగింటి చిట్టిబాబు, దేవత గోపి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చిల్లకూరు పిఏసియస్ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన కెవి నాయుడు



పెళ్లకూరు, స్వర్ణసాగరం సెప్టెంబర్5.

చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడిగా కొచర్ల వెంకటరమణ నాయుడు (కేవి నాయుడు) శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వివిధ ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు మధ్య నూతన ఉత్సాహంతో పిఎసిఎస్ అధ్యక్షుడిగా కె.వి నాయుడు ఆ శాఖ అధికారుల నుండి ధ్రువ పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా పార్టీని నమ్ముకుని, టీడీపీ జెండాను మోసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి మండలంలో అందరి నోట మంచి పేరు సంపాదించుకున్న కేవి నాయుడుని పార్టీ అధిష్టానం చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా పదవిని దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలోనూ, పాలకపక్షంలోనూ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని నియోజకవర్గం రైతు విభాగం ఉపాధ్యక్షులుగా అన్నదాతలకు అండగా, రైతు సమస్యలు మీద పోరాటం చేసిన బలమైన నాయకుడు కె.వి నాయుడు అని ప్రశంసించారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంతో మొదలెట్టి, ప్రజాగళం, యువగళం, బాబు షూరిటీ భవిష్యత్ కి గ్యారెంటీ, సూపర్ సిక్స్ లాంటి కార్యక్రమాలలో పాల్గొని ప్రజల్లో ఉత్తేజం తీసుకురావడం జరిగిందని ఆయన సేవలను కొనియాడారు. 2023 సెప్టెంబర్ 9న నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ తో న్యాయం గెలవాలి అని ధర్నాలు చేసినట్లు చెప్పారు. 2024లో అధిష్టానం మేరకు బాబుని మళ్ళీ రప్పిద్దాం అనే కార్యక్రమం ద్వారా మండలంలోని 24 పంచాయతీలలో తిరిగి తన స్వంత నిధులతో కార్యక్రమం విజయవంతం చేశారు. 2024ఎలక్షన్ లో స్వగ్రామము నందు వైస్సార్సీపీ రౌడీ యిజం ఎదుర్కొని 89ఓట్లు అధిక్యంతో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ విజయానికి దోహద పడ్డారని వివరించారు. నిత్యం పార్టీ కోసం కష్ట పడ్డ కేవి నాయుడుకి పార్టీ గౌరవించి పిఏసిఎస్ చైర్ పర్సన్ గా నియమించినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా కె.వి నాయుడు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పార్టీ కోసం మరెంత ఉత్సాహంగా పని చేస్తామన్నారు. మండలంలో ఉన్న రైతులందరికి ఎనలేని సేవలు, విరివిగా ఋణాలు అందిస్తామన్నారు. తనకు పదవిని కట్టుబెట్టిన పార్టీ అధిష్టానంకు, ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ కి, నియోజకవర్గ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యంకు ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, చిల్లకూరు పిఏసియస్ సభ్యులు వేంపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు మదన్ మోహన్ నాయుడు, నర్రావుల లోకేష్ నాయుడు, దువ్వూరు రాకేష్ రెడ్డి, పాలచురు నరేంద్ర యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఎస్సైని సన్మానించిన కె.వి. నాయుడు



పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 5.

పెళ్లకూరు ఎస్సై కే నాగరాజును చిల్లకూరు సహకార పరపతి సంఘం అధ్యక్షుడు కేవీ నాయుడు శుక్రవారం శాలువాతో సన్మానించారు. నూతనంగా పిఏసిఎస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కేవీ నాయుడు తొలిసారిగా స్థానిక పోలీస్ స్టేషన్ కు చేరుకుని ఎస్సైను సన్మానించి అభినందించారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నేత వేంపల్లి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు అభిమానులు ఉన్నారు.


## ఉత్తమ ఉపాధ్యాయుడు భూమ మదనయ్యకు ఘన సన్మానం.



తవణంపల్లె సెప్టెంబర్ 5 (స్వర్ణసాగరం):

చిత్తూరు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయము నందు ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో విద్యారంగంలో విశిష్ట సేవలందించిన తవణంపల్లి మండలంలోని అరగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజీ (పిజిటి జువాలజీ) ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న డాక్టర్ భూమ మదనయ్యను ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి ఆయనను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అలాగే చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చేతుల మీదుగా సన్మానించి ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ఉత్తమ ఉపాధ్యాయుడిగా సన్మానం అందుకున్న డాక్టర్ భూమ మదనయ్యను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 05

వితానికి దిశా నిర్దేశం చేసి, అజ్ఞానం నుండి విజ్ఞానానికి నడిపించే వారు ఉపాధ్యాయుడని కనిగిరి మున్సిపల్ చైర్మన్ %డ% కోస్మోటిక్ క్లబ్ ప్రెసిడెంట్ అబ్దుల్ గఫార్ అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కనిగిరి కాస్మోటిక్ క్లబ్ లో రిటైర్డ్ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువులుబోధించే పాఠాలు,ఇచ్చే విలువలు మన జీవితాంతం తోడ్పడతాయి.అందుకే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న భారతదేశమంతా ఉపాధ్యాయ దినోత్సవంని జరుపుకుంటున్నామ్మన్నారు.పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న ఉపాధ్యాయులు అందరికి అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో కాస్మోటిక్ క్లబ్ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి కోశాధికారి అల్లూరి సత్యనారాయణ దేవకీ వెంకటేశ్వర్లు బోయల తిరుపతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ప్రకాష్ రావు గోవింద ప్రసాదు రిటైర్డ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి లో మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 05

ప్రేమ, సహనం, శాంతి, సామరస్యాలను బోధించిన మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ – ఉన్ – నబీ పర్వదినాన్ని జరుపుకోవడం శుభ పరిణామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.ముందుగాముస్లిం సోదర, సోదరీమణులకు మిలాద్ – ఉన్ – నబీ శుభాకాంక్షలు తెలియజేసారు.మిలాద్–ఉన్–నబీ పండుగ సందర్భంగా దేవాంగ నగర్ లోని మదరసా: ఇ:సబీబుల్ హుదా మదరసా ప్రాంగణంలో ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ అబ్దుల్ గఫార్ సౌజన్యంతో ప్రత్యేక దువా కార్యక్రమం మరియు మదరసా పిల్లలకు బట్టల పంపిణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎడ్యుకేషనల్ చైర్మన్%%కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ 'అజ్ఞానాన్ని పారద్రోలి అశేష ప్రజానీకంలో విశ్వాసం నింపిన మహమ్మద్ ప్రవక్త జన్మదినానికి గుర్తుగా నిర్వహించుకునే మిలాద్ ఉన్ నబీ ముస్లిం సోదరుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆయన కోరుకున్నారు.నీతి, నిజాయితీ, ప్రేమ, త్యాగం లాంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ జీవితం కొనసాగించిన మహమ్మద్ ప్రవ క్త ప్రవచించిన సూత్రాలను పాటిoచేందుకు ప్రేరణ కల్పించేది మిలాద్ ఉన్ నబీ. సాటివారిని గౌరవిస్తూ, వారి ఆకలి తీర్చే పవిత్ర ఆశయాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో షఫీ హాఫీజ్ రహీం మౌలాన్ కాసి మౌలాన్ అబ్దుల్ రహీం రిటైర్డ్ ఎంఈఓ మస్తాన్వలి , డాక్టర్ నాయబ్ రసూల్ మదర్ తెరిసా అధ్యక్షులు ఎస్ ఎన్ రసూల్ మాజీ ఏఎంసి డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు జలీల్ హన్ను బన్ను మదర్ సేవా సమితి అధ్యక్షులు ఎస్ ఎన్ రసూల్ ఖాజా హుస్సేన్ సమ్మద్ ఖాసీం మస్తాను ముఖరంజి భాష ఇస్మాయిల్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ లో ఘనంగా ఎఫ్.డి.పి. ముగింపు కార్యక్రమం

రేణిగుంట స్వర్ణ సాగరం సెప్టెంబరు 05

శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ లో ఈ నెల ఒకటవ తేదీ నుండి జరుగుతున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం శుక్రవారం ముగింపు సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధి గా జె.ఎన్. టి.యు అనంతపురం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్. జి.ప్రశాంతి ముఖ్య అతిధిగా గా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. క్వాంటమ్ టెక్నాలజీస్ మీద 5రోజులు నుంచి చేస్తున్న ఈ ప్రోగ్రాం ఎంతో దిగ్విజయంగా జరిగింది అని ఇందుకు సహకరించిన శ్రీరామ కళాశాల యాజమాన్యంకు ముఖ్య వ్యక్తలకు, ప్రోగ్రాం లో పాల్గొన్న వివిధ కళాశాలల అధ్యపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్. ఏ. మునిశంకర్ మాట్లాడుతూ ఈ సదస్సును నిర్వహించటానికి అవకాశం కలిపిన్నిన జె.ఎన్. టి. యూ వారికి, అన్ని రకాల వసతులు కలిపించిన కళాశాల యాజమాన్యంకు మరియు హాజరైన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర మరియ డా.జి. ప్రశాంతి ఐదు రోజుల ప్రోగ్రాం కి హాజరైన వారికి సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం.రామిరెడ్డి శ్రీరామ లో ఘనంగా ఎఫ్.డి.పి. ముగింపు కార్యక్రమంశ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ లో ఈ నెల ఒకటవ తేదీ నుండి జరుగుతున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం శుక్రవారం ముగింపు సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధి గా జె.ఎన్. టి.యు అనంతపురం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్. జి.ప్రశాంతి ముఖ్య అతిధిగా గా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. క్వాంటమ్ టెక్నాలజీస్ మీద 5రోజులు నుంచి చేస్తున్న ఈ ప్రోగ్రాం ఎంతో దిగ్విజయంగా జరిగింది అని ఇందుకు సహకరించిన శ్రీరామ కళాశాల యాజమాన్యంకు ముఖ్య వ్యక్తలకు, ప్రోగ్రాం లో పాల్గొన్న వివిధ కళాశాలల అధ్యపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్.ఏ. మునిశంకర్ మాట్లాడుతూ ఈ సదస్సును నిర్వహించటానికి అవకాశం కలిపిన్చిన జె.ఎన్. టి. యూ వారికి ,అన్ని రకాల వసతులు కలిపించిన కళాశాల యాజమాన్యంకు మరియు హాజరైన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర మరియ డా.జి. ప్రశాంతి గారు ఐదు రోజుల ప్రోగ్రాం కి హాజరైన వారికి సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం.రామిరెడ్డి , డైరెక్టర్స్ మన్నెం.రామసుబ్బారెడ్డి మన్నెం.అరవిందుకుమార్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు. డైరెక్టర్స్ మన్నెం.రామసుబ్బారెడ్డి మన్నెం.అరవిందుకుమార్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# మదర్ తెరిసా వర్ధంతి సందర్భంగా మదర్ సేవాసమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ





కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 05

కనిగిరి మున్సిపాలిటీలోని కనకపట్నం వద్ద గల పరిశుద్ధ ఫాతిమా మాత బాలుర వసతి గృహం నందు లో మదర్ తెరిసా గారి వర్ధంతి కార్యక్రమాన్ని మదర్ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మదర్ తెరిసా తన జీవితకాలమంతా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే కాలం చెల్లించారని మదర్ తెరిసా వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి సేవలందించారని నిరుపేద విద్యార్థుల కోసం పలు సేవా సంస్థల ద్వారా అనేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థుల యొక్క జీవితంలో పెను మార్పులు వచ్చే విధంగా సేవలందించారని పారిశుద్ధ కార్మికుల పట్ల అయితేనేమి నిరుపేద కుటుంబ పట్ల అనేక సేవలందించి సేవా మూర్తిగా పేరుగాంచారని తెరిసా గారి సేవలను ప్రపంచంలోని అనేక దేశాలు గుర్తించి తెరిసా గారికి అనేక రకాల అవార్డుల తో గౌరవించారని తెరిసా గారు టీచరుగా, ప్రిన్సిపాల్ గా, వైద్యరాలుగా, సేవా మూర్తిగా ప్రపంచంలోని అనేక దేశాల్లో గుర్తింపు పొందిన మాతృమూర్తి అని కొనియాడారు చదువు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫాదర్ హృదయ రాజ్ మాట్లాడుతూ మదర్ తెరిసా గారి సేవలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు కూడా ఎదుటి వారికి సేవ చేయాలనే దృక్పథంతో ముందుకు సాగాలని వారు కోరినారు తొలుత మదర్ తెరిసా గారి చిత్రపటానికి కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పరిశుద్ధ ఫాతిమా మాత బాలుర వసతిగృహం అధ్యాపక బృందం మరియు మదర్ సేవ సమితి సభ్యుల తో కలిసి పూలమాలేసి నివాళులర్పించారు అనంతరం వసతి గృహంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు మదర్ సేవ సమితి సభ్యుల సహకారంతో దుప్పట్లు పంపిణీ చేసినారు సదురు ప్రాంగణంలో మొక్కలు నాటినారు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు కోరినారు ఈ కార్యక్రమం లో మదర్ సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఎన్ రసూల్ ,పసుపులేటి అరుణోధర్, కనిగిరి మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ గూడూరి అబ్రహం లింకన్, ఆర్.ఎం.పి డాక్టర్ పచ్చవ వెంకట చంద్రశేఖర్ ,కనిగిరి నియోజకవర్గం బీసీ సంఘ ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, కనిగిరి బీసీ సంఘ అధ్యక్షులు ఏ.ఎం.సి మాజీ డైరెక్టర్ బొట్టు శీను పల్లా మాలకొండయ్య, ఎల్.ఐ.సి చెరుకూరి వెంకటనారాయణ, నవ కుమార్, ఆర్యవైశ్య నాయకులు నాదెళ్ల నరసింహారావు ,ఆర్టీసీ రిటైర్ ఉద్యోగి షేక్ గౌస్ బాషా, నూర్ భాష సంఘ నాయకులు బాజీ ,ఏ.ఐ.టి.యు.సి నాయకులు షేక్ అబ్దుల్ సమద్ ,మహిళా సంఘ నాయకురాలు షేక్ నాగు రూబీ మరియు పరిశుద్ధ ఫాతిమా మాత బాలుర వసతి గృహ అధ్యాపక బృందం ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వడాయత్తు ఉత్సవము ఏకాంత సేవ

కాణిపాకం , సెప్టెంబర్ 5 స్వర్ణ సాగరం





కాణిపాకం సాయంత్రం ధ్వజారోహణము దేవస్థానం వారిచే వైభవంగా నిర్వహించారు, రాత్రి అభిషేకం వడాయత్తు ఉత్సవము ఉభయ దారులు కీర్తిశేషులు గాలి ఉమాపతి నాయుడు కారకంపల్లి వారి జ్ఞాపకార్థం కుమార్తె ఎం. సుజాత, రాత్రి ఏకాంత సేవ కీర్తిశేషులు కె సోమశేఖర్ రెడ్డి వారి జ్ఞాపకార్థం వారి కుమారులు కాణిపాకం, వారిచే అభిషేకం నిర్వహించడం జరిగింది, శుక్రవారం రాత్రి ఏకాంత సేవ ఉభయ దారులు వరుస పురువీధులలో వైభవంగా మేళ తాళాలు కోలాటం నడుమ ఊరేగింపుగా వెళ్లి ఆలయానికి చేరుకొని స్వామివారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకం వివిధ పుష్పాలతో అలంకరించడం జరిగింది. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు, వైభవంగా ఏకాంత సేవ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో పెంచల కిషోర్, కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు ఆలయ ఉభయ దారులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాలతో నిర్మించిన ప్రపంచ ఏడు వింతల పార్కు

## కాకి పిచ్చుక స్కూల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ వివరణ...



కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 05

కనిగిరి కాకి పిచ్చుక పాఠశాలలో శుక్రవారం వ్యర్థాలతో నిర్మించిన ప్రపంచ ఏడు వింతల పార్కు గురించి పాఠశాల డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ చిన్నారులకు వివరించినారు.ఢిల్లీ లోని రాజీవ్ గాంధీ స్మృతి వనంలో 2019లో ఈ పార్క్ ను హెూమ్ మినిస్టర్ శ్రీ రాజ్‌నాథ్ సింగ్ గారు ప్రారంభించారు.దీనిని సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ నిర్మించింది.ఈ పార్క్ లోని అన్ని అద్భుతాలు వేస్ట్ మెటీరియల్స్ అయినటువంటి పాడైన కార్లు, ట్రక్కులు, ఇనుప రాడ్లు, పైపులు, పాత ఫ్యాన్లు, నట్ బోల్టు మొదలైనవాటితో తయారు చేయబడ్డాయి.ప్రపంచంలో ఉన్న ఏడు అద్భుతాలు ఇక్కడ చూడవచ్చు.ఈ శిల్పాలను సుమారు 150 టన్నుల వేస్ట్ మెటీరియల్ తో తయారు చేశారు. ఇక్కడ ఉన్న అద్భుతాలు1. తాజ్ మహల్ (భారతదేశం)2. ఐఫిల్ టవర్ (ఫ్రాన్స్) 3. లీనింగ్ టవర్ ఆఫ్ పీసా (ఇటలీ)4. క్రైస్ట్ ది రీడీమర్ విగ్రహం (బ్రెజిల్)5. గ్రేట్ పిరమిడ్ ఆఫ్ గిజా (ఈజిప్ట్)6. కొలస్సియం (ఇటలీ)7. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ (అమెరికా).

పార్క్ మొత్తం సౌరశక్తి తో నడుస్తుంది. రాత్రి సమయంలో కలర్‌ఫుల్ లైటింగ్ తో ఈ అద్భుతాలు మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి.పర్యావరణ పరిరక్షణ, రీసైక్లింగ్ యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఇది పర్యాటకులకు మాత్రమే కాకుండా విద్యార్థులకు కూడా ప్రేరణాత్మక స్థలం అని ఆయన తెలియజేసినారు. అనంతరం చిన్నారులు రంగురాళ్ల ఆటలు, దాగుడుమూతలు, వామన గుంటలు, ఏడు పెంకుల ఆటలు ఆడినారు. తరువాత చిన్నారులు అ ఆ లతో కూడిన పద్యాన్ని దృశ్యరూపంలో చేసి అలరించినారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# షణ్ముఖి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 05

కనిగిరి పట్టణంలోని మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల నందు శుక్రవారం ఏర్పాటు చేసిన మీరంపల్లి శ్రీహరి–కాశీశ్వరి కుమార్తె షణ్ముఖి జన్మదిన వేడుకల్లో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని ఆశీర్వాదించ్చారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ తమ్మనేని సుజాత, విజేత కళాశాల కరస్పాండెంట్ అరునోధర్, మదర్ తెరిసా సేవా సమితి అధ్యక్షుడు ఎస్ ఎన్ రసూల్ డాక్టర్ నాయబ్ రసూల్ నాగూర్ బీ భారతి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో టీచర్స్ పాత్ర చాలా ముఖ్యమైనది ఎమ్మెల్యేఉగ్ర



కనిగిరి నియోజకవర్గం సీ ఎస్ పురం

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమైనదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధ కృష్ణన్ జయంతి సందర్భంగా సీ ఎస్ పురం మండలం చింతలపూడి నాగుల వరం గ్రామాలల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురుపుజోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ ను తీర్చి దిద్దే భాధ్యత ఉపాధ్యాయులదే నని ఆయన తెలిపారు.గురువులు మార్గదర్శకాలు భవిష్యత్లో విద్యార్థులుకు ఉపయోగ పడతారని ఆయన తెలిపారు.

# కె టి సి స్టడీ సర్కిల్ లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 05



కె టి సి స్టడీ సర్కిల్ లో టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. భారత మాజీ రాష్ట్రపతి, మహానుభావుడు, విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు గురవుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తూ పాటలు, నాటికలు, ప్రసంగాలు నిర్వహించారు. “గురువు సమాజానికి మార్గదర్శకుడు” అనే సందేశాన్ని ప్రతిధ్వనింపజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ డా. కె టి సి పాపారాయుడు గారు మాట్లాడుతూ %–% “ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు. విద్యతో పాటు విలువలు నేర్పించడం గురువుల అసలైన కర్తవ్యము” అని అన్నారు. డైరెక్టర్ కె ఆదినారాయణ గారు మాట్లాడుతూ %–% “విద్యార్థులు గురువులను గౌరవించి, వారి మార్గదర్శకత్వంలో కష్టపడి చదవాలి” అని సూచించారు. అలాగే టీచర్ శ్రావణి గారు మాట్లాడుతూ %–% “ఉపాధ్యాయులుగా విద్యార్థుల విజయమే మా గర్వకారణం” అని పేర్కొన్నారు. చివరగా ఉపాధ్యాయులకు విద్యార్థులు పూలమాలలు వేసి సన్మానించారు.



# సంయుక్త వెరీ స్పెషల్!

కన్నడ చిత్ర పరిశ్రమలో తన నటనతో గుర్తింపు పొందిన సంయుక్తా హెగ్డే.. సినిమాలతో పాటు ప్రాణుల సంక్షేమం కోసం అద్భుతమైన పనులు చేస్తోంది. ఆమె స్థాపించిన 'ప్రాణా యానిమల్ ఫౌండేషన్' ద్వారా 4000 కంటే ఎక్కువ ప్రాణులను రక్షించి మానవత్వాన్ని చాటుతోంది. సంయుక్తా హెగ్డే 2007లో 'ఆ దినగలు' సినిమా నుంచి 2024లో వచ్చిన 'మార్క్స్' వరకు తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఐతే.. నటన తన జీవితంలో ఒక భాగం మాత్రమే. తన అసలైన అభిరుచి ప్రాణుల సంక్షేమం. ఈ దిశగా ఆమె చేస్తున్న పనులు సామాన్యులకు స్ఫూర్తిదాయకం. ఒకరోజు ఒక కాలవలో చిక్కుకున్న కుక్కపిల్లను చూసింది. ఆ పిల్లను రక్షించి 'గుండా' అని పేరు పెట్టి దత్తత తీసుకుంది. ఐతే.. కొంతకాలానికి అది చనిపోయింది. ఆ ఇన్సిడెంట్ తనలో ప్రాణుల పట్ల బాధ్యతను మరింత బలపరిచింది. 'ప్రాణా యానిమల్ ఫౌండేషన్' స్థాపించేలా ప్రేరేపించింది. సంయుక్త ప్రాణా అనిమల్ ఫౌండేషన్‌ను 2022లో స్థాపించింది. ఈ సంస్థ ప్రధాన లక్ష్యం వీధి ప్రాణులను రక్షించడం, పునరావాసం కల్పించడం, వాటికి ఇళ్లను సమకూర్చడం. బెంగళూరులోని కనకపుర రోడ్డు సమీపంలో ఈ సంస్థ ఒక పిల్లుల పునరావాస, దత్తత కేంద్రాన్ని నడుపుతోంది. వీధిలో తిరిగే, వదిలివేయబడిన పిల్లులకు చికిత్స, శస్త్రచికిత్స అనంతర సంరక్షణ, దత్తత సౌకర్యాలను అందిస్తుంది. ప్రాణా యానిమల్ ఫౌండేషన్ కేంద్రం 2025లో 7వ సీఎంఎస్బీ నేషనల్ అవార్డులలో 'బెస్ట్ యానిమల్ రైట్స్ ఎన్జీఓ'గా గుర్తింపు పొందింది.ఈ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 4000 కంటే ఎక్కువ ప్రాణులను రక్షించింది సంయుక్త.

## మరపురాని ప్రయాణం ముగిసింది



బాలీవుడ్ యంగ్ బ్యూటీ అనన్య పాండే, కార్తీక్ ఆర్యన్ కాంబినేషన్‌లో రాబోతున్న మూవీ 'తు మేరి మైన్ తేరా మైన్ తేరా తుమేరీ'. సమీర్ విద్వాన్స్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను ధర్మా ప్రొడక్షన్ బ్యానర్‌పై కరణ్ జోహీర్, అదార్ పూనవల్లా, షరీన్, భూమిక తివారీ, అపూర్వ మెహతా, నిర్మిస్తున్నారు. ఇందులో నీనా గుప్తా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఈ సినిమా భారీ అంచనాల మధ్య వచ్చే ఏడాది వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 13న థియేటర్స్‌లోకి రాబోతుంది.ఇదిలా ఉంటే.. తాజాగా, అనన్య పాండే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. 'తు మేరి మైన్ తేరా మైన్ తేరా తుమేరీ' షూటింగ్ పూర్తి అయినట్లు వెల్లడించింది. మరపురాని, సరదాగా నిండిన, సూపర్-ఫాస్ట్ రోలర్-కోస్టర్ రైడ్ 57 రోజుల ప్రయాణం ముగిసింది. మా టీమ్ లేకుండా ఈ ప్రయాణం సాధ్యం అయ్యేది కాదు. నాకు ఇష్టమైన షరీన్ మంత్రి, అరోరా కిషోర్ ఎనర్జీలు ముఖ్యమైనవి. అందుకే కరణ్ జోహర్, అపూర్వ మెహతా, అదార్ పూర్ణావాలా ఈ ప్రాజెక్ట్‌ను మరింత ప్రత్యేకంగా చేశారు. అద్భుతమైన కోస్టార్‌గా ఉన్నందుకు నా ప్రియమైన కార్తీక్ ఆర్యన్‌కు ధన్యవాదాలు. టిఎంఎంటిలో మీరు చేసిన పాత్రను మరెవరూ చేయలేరు. మీతో కలిసి పనిచేయడం ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుంది. పెద్ద తెరపై వారి మాయాజాలాన్ని చూడటానికి వేచి ఉండండి. కరణ్ శర్మకి ప్రత్యేక ధన్యవాదాలు. సినిమా విడుదలైన తర్వాత అతను అందరి కంటే ఎక్కువ క్రేజ్ సంపాదించుకుంటాడని నేను అనుకుంటున్నాను. మన ప్రపంచాన్ని అవిశ్రాంతంగా సజీవంగా తీసుకువచ్చి, రాత్రి పగలు అని తేడా లేకుండా పని చేసి ప్రతి ఒక్కరికీ థాంక్స్. మీరందరూ నవ్వడానికి, ప్రేమలో పడటానికి సిద్ధంగా ఉండండి. నేను వేచి ఉండలేను. థియేటర్లలో కలుద్దాం" అని రాసుకొచ్చింది. అలాగే సెట్ ఎంజాయ్ చేస్తున్న వీడియోను షేర్ చేసింది.

## రూ.30 కోట్లు ఎక్కువే.. నా మైండ్‌లో తను మాత్రమే ఉంది!

"కల్యాణి ప్రియదర్శన్ నాకు చెల్లిలాంటిది. మేమిద్దరం ఒకేలా ఉంటాం, ఒకేలా ఆలోచిస్తాం. చంద్ర పాత్ర కోసం తను తప్ప మా మైండ్‌లోకి వేరే ఎవరి పేరు రాలేదు. నన్ను ఎలాగైతే మీవాడిగా భావించారో అలాగే నేను నిర్మించిన 'కొత్త లోక' చిత్రాన్ని కూడా మీ సినిమాగా భావించి ఆదరిస్తున్నందుకు తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు" అని దుల్కర్ సల్మాన్ అన్నారు. కల్యాణీ ప్రియదర్శన్ లీడ్ రోల్‌లో, నస్లెన్ కీలక పాత్రలో నటించిన మలయాళ చిత్రం 'లోక చాప్టర్ 1: చంద్ర'. ఈ మూవీ వారం రోజుల్లోనే రూ.100 కోట్లు వసూలు చేసింది. డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ చిత్రాన్ని తెలుగులో 'కొత్త లోక' పేరుతో ఆగస్టు 29న నిర్మాత సూర్యదేవర నాగవంశీ విడుదల చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ చిత్ర విజయోత్సవానికి దర్శకులు నాగ్ అశ్విన్, వెంకీ అట్లూరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ "ఈ సినిమా బడ్జెట్ తక్కువని మీరు అనుకోవచ్చు. కానీ, మలయాళ పరిశ్రమలో ఈ బడ్జెట్ చాలా ఎక్కువ. అయితే నేను బడ్జెట్ గురించి ఆలోచించలేదు. డైరెక్టర్, డీఓపీ మధ్య బాండింగ్ బాగుంటే మంచి సినిమాలు చేయొచ్చు" అని చెప్పారు. నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. "అందరిలాగే నేను కూడా ఈ సినిమా రెండో భాగం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అని పేర్కొన్నారు. "ఈ సినిమా ప్రారంభించినప్పుడు మలయాళంలో రూ.30 కోట్లు అనేది చాలా ఎక్కువ. నిర్మాతగా ధైర్యం చేసిన దుల్కర్ సల్మాన్‌ని అభినందించాలి" అన్నారు వెంకి అట్లూరి. "ఇలాంటి సూపర్ హీరో సినిమాని డిస్ట్రిబ్యూట్ చేయడం హ్యాపీగా ఉంది" అన్నారు నాగవంశీ. కల్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ%-% "మా సినిమాకి, మాకు ఇంత పెద్ద హిట్ ఇచ్చిన తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు" అని తెలిపారు. "తెలుగు ప్రేక్షకులు మా సినిమాపై కురిపిస్తున్న ప్రేమకు హ్యాపీగా ఉంది" అన్నారు డొమినిక్ అరుణ్. ఈ చిత్రాన్ని తమిళనాడులో ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ విడుదల చేసింది. గురువారం మధ్యాహ్నం చైన్నైలో సక్సెస్ మీట్ నిర్వహించారు.



## ఉత్తేజకరమైన అధ్యాయం ప్రారంభమవుతోంది

టాలీవుడ్ స్టార్ హీరో రాజశేఖర్ కూతురిగా శివాత్మిక ఇండస్ట్రీకి పరిచయం అయింది. 'దొరసాని' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. ఇక ఆ తర్వాత పంచతంత్రం, కల్కి, ఆకాశం, రంగమార్తండ, వంటి మూవీస్ చేసింది. అంతేకాకుండా తమిళంలోనూ నటించి శివాత్మిక అనతి కాలంలోనే ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. ప్రస్తుతం వరుస సినిమాలు అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది. శివాత్మిక త్వరలోనే 'బాంబ్' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. విశాల్ వెంకట్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శివాత్మిక రాజశేఖర్, అర్జున్ దాస్ జంటగా నటించారు. దీనిని జెంబ్రియో పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఇందులో కాళి వెంకట్, నాసర్, అభిరామి, సింగంపులి, బాలా శరవణన్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 12న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, శివాత్మిక తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ కొత్త సినిమాను ప్రకటించింది. అంతేకాకుండా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూజా కార్యక్రమాలు కూడా పూర్తైనట్లు వెల్లడిస్తూ ఫోటోలు షేర్ చేసింది. ఈ సినిమాలో శివాత్మిక '35 చిన్న కథ కాదు'తో హిట్ అందుకున్న విశ్వ దేవ్ రాచకొండ జత కట్టబోతున్నారు. అదిత్యమండల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం గోల్డ్ బాక్స్ బ్యానర్‌పై చిరు కూతురు సుస్మిత కొనిదెల నిర్మాణంలో రాబోతున్న 7వ ప్రాజెక్ట్ కావడం విశేషం. 'వరం' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ త్వరలోనే ప్రారంభం కాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ శివాత్మిక త్వరలోనే ఉత్తేజకరమైన అధ్యాయం ప్రారంభమవుతుందని తెలపడంతో నెటిజన్లు ఆమెకు కంగ్రాట్స్ చెబుతున్నారు. అలాగే హిట్ అందుకోవాలని కోరుతున్నారు.

